# శాఖలో క్రమశిక్షణ, సమయపాలన ముఖ్యం: పోలీస్ కమిషనర్



8 లో..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 03, ఫిబ్రవరి 2024




## మహబూబాబాద్ పార్లమెంట్ బరిలో

# డాక్టర్. రవి

- రెండుసార్లు ఇల్లందు అసెంబ్లీ టికెట్ ను త్యాగం చేసిన ఘనుడు
-పార్టీ అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం అన్న రవి





2 లో..

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**- ఇల్లందు నియోజకవర్గంలోనీ ఐదు మండలాల్లో ప్రతి గడపకు సుపరిచితుడైన డాక్టర్ రవి 2018 ,2023 అసెంబ్లీ ఎన్నికలలో చివరిదాకా తన పేరు పరిశీలనలో ఉండి వేరొకరికి అసెంబ్లీ టికెట్ కేటాయించినప్పటికి అధిష్టాన వర్గ సూచనలతో అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారు.



## రైతులకు కుచ్చుటోపి పెడుతున్న

# రైస్ మిల్లు యజమాని

- బాధితులు అడిగితే ఆడవారిని ముందు పెట్టి తిట్టిస్తున్న యజమాని
- డీఎస్ఓ ఇచ్చిన సమాధానానికి సంతృప్తి చెందని రైతులు.





2 లో..

**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్)** - మండల కేంద్రంలో రైతుల సొమ్మును దోచుకుంటూ రైస్ మిల్ యజమానులు బరితెగిస్తున్నారు. నిన్నగాక మొన్న జరిగిన సంఘటన మరువకముందే మరో సంఘటన మండల కేంద్రంలోని రైస్ మిల్లులో రైతులు ఆరుగాలం పండించి తమ తినడానికి మిల్లు ఆడించే క్రమంలో మిల్లు యజమాని దోచుకునే సంఘటన గురువారం జరిగింది.

## నేడు నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



8 లో..

# డ్రైనేజ్ ని మింగిన ఘనుడు



- కాల్వను ఆక్రమించి కమర్షియల్ గది నిర్మాణం
- మరుగుదొడ్డి నిర్మాణానికి సైతం డ్రైనేజి నే ఆధారం
- ప్రభుత్వ అధికారి కక్కృత్తి పై విమర్శలు
- గమ్మునున్న మున్సిపల్ అధికారులు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు



2 లో..

# మహబూబాబాద్ పార్లమెంట్ బరిలో డాక్టర్. రవి



2003లో వరంగల్ నందు వైద్య విద్యను అభ్యసిస్తున్న కాలంలో అప్పటికే తన తండ్రి, మేనమామ కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్టియుసిలో బాధ్యులుగా ఉండడం తో కాంగ్రెస్ పార్టీపై అభిమానం తన అభిమానాన్ని పెంచుకున్నాడు. ఆనాడు లంబాడ జాతిని ఇందిరా గాంధీ ఎస్టీ జాబితాలో చేర్చడం, అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పరిపాలనకు ఆకర్షితులై యువజన కాంగ్రెస్ లో చేరారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్ లో వైద్య విద్యను అభ్యసిస్తున్న రవి ఉద్యమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. 2009లో వైద్యవిద్య పూర్తి అయిన తరువాత పుట్టిన ఊరు ఇల్లందు ప్రజలకు సేవ చేయాలనే తపనతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పేదలకు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించేవారు. దీర్ఘ కాలిక జబ్బులను వెలికి తీసి మెరుగైన వైద్యం కోసం వరంగల్, హైదరాబాదు నగరాల కు పంపించేవారు. ఆరోగ్యశ్రీ లో వివిధ శస్త్ర చికిత్సలకు ఉచిత వైద్య సహాయాన్ని పొందేందుకు సహకరించేవాడు. అంతేకాకుండా హైదరాబాద్ వరకు వెళ్లడానికి ఆర్థికంగా ఇబ్బందిపడేవారికి తానే ఆర్థిక సహాయాన్ని అందించి వారి ప్రయాణానికి సహకరించేవారు.సమాజంలోని రెక్కాడితే గాని డొక్కాడని ఆటోడ్రైవర్లు, హమాలీలు, కూలీలకు ఉచిత వైద్యాన్ని అందించే వారు.కోవిడ్ సమయంలో కుటుంబ సభ్యులు క్లినిక్ కు వెళ్లొద్దని వారించినా తన ప్రాణాలకు తెగించి నియోజకవర్గంలో తనను విశ్వసించే వేలాది ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత ఆయనది.ప్రజా వైద్యునిగా గుర్తింపునిచ్చి తిరిగి క్రియాశీలక రాజకీయాలలో తన పాత్ర పోషించాల్సినదిగా వివిధ వర్గాల విజ్ఞప్తుల మేరకు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తిరిగి రాజకీయ జీవితాన్ని పున ప్రారంభించి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 2018లో టికెట్ ఆశించి భంగపడ్డా కూడా ఆనాడు పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు.ఆ తర్వాత గెలిచిన ఎమ్మెల్యే పార్టీ ఫిరాయించినా, కాంగ్రెస్ పార్టీని విడిచి అందరు వెళ్లిపోయినా, పార్టీకి మనుగడ లేదని టీఆర్ఎస్ శ్రేణులు ఎద్దేవ చేసినా పార్టీ జెండా మాత్రం వదలలేదు.కరోనా కష్టకాలంలో ఎవరు బయటకు రావడానికి సాహసించలేని కఠిన పరిస్థితులలో ఒకవైపు పేద ప్రజలకు వైద్య సేవలు చేస్తూనే మరొకవైపు ఆసుపత్రి వరకు రాలేని మారుమూల ప్రాంతాలలో నివశిస్తున్న పేద ప్రజలకు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన మందులు ,బియ్యం, నిత్యవసర వస్తువులు ,కూరగాయలుఇంటికి వెళ్ళి ఇచ్చేవారు. ఆ రోజుల్లో డాక్టర్. సోనియమ్మ పుట్టినరోజు నాడు ఇల్లందు పట్టణ, మండల పేద సోదరీమణులకు నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమం చేసి పేద మహిళల మనసులో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ,తెలంగాణ తల్లి సోనియమ్మ అని నియోజకవర్గ ప్రజలకు గుర్తుకు చేసే ప్రయత్నం చేశారు.తనకు టికెట్ రావడం కంటే ఎక్కువగా కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో అధికారంలోకి తీసుకొని రావడమే లక్ష్యంగా పెట్టుకుని నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గల ప్రతి గిరిజన తండాలకు ,ఆదివాసి గుడెంలలోకి వెళ్లి ప్రతి గడపను తట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను, టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేవారు. టిపిసిసి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ,వరంగల్, హైదరాబాద్ లలో ఎక్కడ బహిరంగ సభ నిర్వహించిన నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది కార్యకర్తలను వాహనాలలో తీసుకెల్లే వారు నియోజకవర్గంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలను పరామర్శించడం, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, ఆర్థిక సహాయాన్ని అందించడం, మరణించిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం చేసేవాడు. తల్లిదండ్రులు లేని చిన్నారుల విద్యాభ్యాసాన్ని కొనసాగించడం కోసం వారికి సహకారం అందించడం, వారి కుటుంబాలకు ఉచిత వైద్యాన్ని అందించడం, కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చేవారు. రాహుల్ గాంధీ వరంగల్ నగరంలో ప్రకటించిన రైతు డిక్లరేషన్ ను కరపత్రాల,పోస్టర్ ల ద్వారా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రతి రైతుతో మమేకమై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను క్షుణ్ణంగా వివరించి రైతుల,గ్రామీణ ఓటర్లను కాంగ్రెస్ వైపు మరల్చడంలో వారి పాత్ర మరువలేనిది. హత్ సే హత్ జోడో పాదయాత్ర స్ఫూర్తిగా వారి ఆలోచనలను ప్రజలలోకి తీసుకువెళ్లడం కోసం దాని కొనసాగింపు కార్యక్రమంగా నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణంలోని ప్రతి వార్డులోను ఐదు మండలాల లోని ప్రతి గ్రామంలో పాదయాత్ర నిర్వహించి రాహుల్ గాంధీ ఆలోచనలను కరపత్రాల ద్వారా ,డోర్ స్టిక్కర్స్ ద్వారా ప్రతి ఇంటికి అందజేసి తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను ప్రజలలో రేకెత్తించారు.

ఆ తర్వాత ప్రియాంక గాంధీ హైదరాబాదులో ప్రకటించిన యువ డిక్లరేషన్ కరపత్రాల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా నియోజకవర్గంలోని అత్యధిక యువతకు చేరవేసి వారి ఆలోచనలను కాంగ్రెస్ పార్టీ వైపు మరల్చడంలో సఫలీకృతులయ్యారు.

ఎన్నికలకు సరిగ్గా మూడు నెలల ముందు సోనియా గాంధీ హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించిన సభలో ప్రకటించిన 6 గ్యారంటీ స్కీం లను సరిగ్గా 15 రోజులలో వాల్ పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీల ద్వారా ప్రతి గ్రామానికి చేరవేసి ఎన్నికల సమీపిస్తున్న క్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఓటర్ల యొక్క ఆలోచనలను ప్రభావితం చేసి వారిని కాంగ్రెస్ పార్టీ వైపు మరల్చడంలో వారు ప్రధాన పాత్ర పోషించారు. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో ఇల్లందుకు వచ్చినప్పుడు 5,000 మంది కార్యకర్తలను రోడ్డు మీదకు తరలించి పాదయాత్రను, కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేశారు. తర్వాత సిఎల్పీ నేత భట్టి విక్రమార్క తలపెట్టిన పాదయాత్రలో పాల్గొని , ఖమ్మం ముగింపు సభకు దాదాపుగా 300 వాహనాలలో కార్యకర్తలను తరలించడంతో ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వలేమి లేదని, ప్రజలందరూ ,అధికార పక్షం కూడా కాంగ్రెస్ పార్టీ వైపు తిరిగి చూసిన పరిస్థితిని ఆరోజు సృష్టించారు.కాంగ్రెస్ పార్టీకి డాక్టర్ .రవి చేసిన విస్తృత సేవలను అధిష్టానం గుర్తించి ఏ ఐ సి సి లో తన పేరును ఇల్లందు నియోజకవర్గానికి అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించే క్రమంలో కొన్ని సమీకరణలలో అతనికి టికెట్ ఇవ్వలేకపోవడంతో అప్పటి ఎఐ సిసి ఇన్చార్జ్ జనరల్ సెక్రటరీ మానిక్ రావ్ ఠాక్రే ,సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ,పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లు ఫోన్ చేసి నిరాశ చెందవద్దని ప్రభుత్వం వచ్చాక తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.నియోజకవర్గంలోని యువకులు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, మేధావులు, వ్యాపార వర్గాలు ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధిలో తన కృషికి మెచ్చి వారి నుండి వచ్చిన సలహాలు మరియు ఒత్తిడితోనే తనను నమ్ముకున్న ప్రజల కోసం మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు.ఆ క్రమంలోనే మహబూబాబాద్ ఎస్టి పార్లమెంట్ స్థానానికి తన పేరును పరిశీలించాలని ఎఐ సిసి ఇంచార్జ్ దీపదాస్ మున్సి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లను అభ్యర్థించారు. విద్యావేత్త ,సౌమ్యుడు,ప్రజా సమస్యలను చట్టసభల్లో లేవనెత్తడానికి వివిధ భాషల్లో మాట్లాడే ప్రావీణ్యం కలిగిన యువ నాయకునిగా డాక్టర్. రవి పేరును హై కమాండ్ మహబూబాద్ పార్లమెంట్ స్థానానికి పరిశీలిస్తున్నట్టుగా, టికెట్ అతనికే దక్కే అవకాశాలు నిండుగా ఉన్నట్లు తెలుస్తుంది.

## డ్రైనేజ్ ని మింగిన ఘనుడు

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం పట్టణంలో కబ్జాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. కొందరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తుంటే మరికొందరు డ్రైనేజిలను సైతం వదిలేలా లేరు. స్థానికంగా ఇలాంటి ఘటనే కాస్త ఆలస్యంగా వెలుగుచూసింది. మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు, ఫ్యూన్ బస్తిలో ఓ ప్రభుత్వ అధికారి ఇంటి ముందు దర్జాగా కమర్షియల్ కి ఉపయోగపడేలా రూమ్ నిర్మాణం చేపట్టాడు. నిర్మాణం చేయాలంటే తనకున్న స్థలంలో ఐతే రూమ్ పెద్దగా రాదకున్నాడో ఏమో! ఏకంగా డ్రైనేజి ని పూర్తిగా మింగేసి నిర్మాణం పూర్తి చేసాడు. అదీ చాలదన్నట్టు బాత్రూమ్ ని సైతం డ్రైనేజీ మీదనే నిర్మించాడు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం ఐతే ఎవరికంట పడలేదేమో అనుకోవొచ్చు. కానీ జాతీయ రహదారికి కూతవేటు దూరంలోనే నిసిగ్గుగా నిర్మాణం చేపట్టడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణం చేపట్టి నెలలు



గడుస్తున్నా మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూసినట్లు కనిపించడంలేదు. ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే భారీగా ముడుపులు అందడమే అందుకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. తను ఓ ప్రభుత్వ అధికారి కావడంతో తనను ఎవరు ఎం చేయాలేరనే ధైర్యంతో ఆ అధికారి తన ఇంటి ముందు కాలువా పై రూములు నిర్మించాడని, మున్సిపల్ అధికారుల చేతులు తడిపి విషయాన్ని బయటకు రాకుండా మరుగున పెట్టె ప్రయత్నం చేసాడని బస్తీలో పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. పైసలిస్తే నడిరోడ్డుపై నిర్మాణం చేసినా అడిగేనాదుడే లేడన్న చందంగా మున్సిపల్ సిబ్బంది తీరు దీనికి అద్దం పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధికారికి స్థానిక రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయని వినికిడి. ముడుపులు అందడం వల్లే మున్సిపల్ సిబ్బంది కళ్ళుండి గుడ్డివారిలా వ్యవహరితున్నారని, సామాన్యుల ఇలా చేస్తే ఊరుకుంటారా అని ప్రశ్నింస్తున్నారు. ఓ ప్రభుత్వ అధికారై ఉండి సమాజానికి ఆదర్శంగా వుండాల్సింది పోయి డ్రైనేజి ఆక్రమించడమేంటని, సార్ వారి కకృత్తి పై పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతులకు కుచ్చుటోపి పెడుతున్న రైస్ మిల్లు యజమాని.....



ఈ సంఘటనతో మిల్లు యజమానులు చేసే అక్రమాలు అధికారులకు తెలిసే జరుగుతుందా ఇకనైనా అధికార యంత్రాంగం కదిలేనా అనే వాదనలు మండల కేంద్రంలో చక్కెర్లు కొడుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మురళీకృష్ణ రైస్ మిల్లులో గురువారం మందలపల్లి గ్రామానికి చెందిన రైతులు సుమారు 20 నుంచి 30 బస్తాల వరి ధాన్యం మిల్లు ఆడించడానికి మిల్లు యజమానికి ఇవ్వగా 76 కేజీల బస్తా ధాన్యానికి 45 కేజీల నుండి 50 కేజీల వరకు బియ్యం రావలసి ఉండగా మిల్లు యజమాని మాయతో 29 కేజీల నుంచి 35 కేజీల వరకు బియ్యం రావటంతో రైతులు విస్తు పోయారు. ఈ విషయంపై రైతులు మిల్లు యజమానిని ప్రశ్నించగా మేమేమైనా తింటున్నామా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ వారి ఇంటి దగ్గర ఆడవారిని పిలిచి రైతుల పైకి ఉసిగొలిపి దౌర్జన్యంగా తిట్టిస్తూ తను అక్కడ నుంచి జారుకున్నాడు. దమ్మపేట మండలం ఏజెన్సీ ప్రాంతం అవటంతో వారు చేసే అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.ఏజెన్సీ ప్రాంతంలోని అమాయక గిరిజన,గిరిజనేతర, నిరక్షరాస్యులైన రైతుల శ్రమను,రైతుల కష్టాన్ని దోపిడీ చేసి సొమ్ము చేసుకుంటున్న యజమాని తీరు గురించి తెలిసిన రైతులు ఆశ్చర్యానికి గురవుతున్నారు రైతులు వెళ్లి అధికారులకి ఫిర్యాదు చేయగా జిల్లా కేంద్రంలో నుండి డిఎస్ఓ రుక్మిణి వచ్చి చివరికి మాకు రైతు వారి మిల్లలతో సంబంధం లేదనన్నారు. అలా అనటంతో అసంతృప్తి చెందిన రైతులు అందరూ కూడా నిలదీగా మిల్లు ఓనర్‌తో ఏవైతే ధాన్యం తక్కువ అయిందని అంటున్నారు. ఆ దాన్యం రైతుకు తిరిగివుండేని ఆమె మధ్యవర్తిగా రైతుకి మిల్లు యజమానికి మధ్య వర్తిగా వ్యవహరించడం రైతులను ఇటు ప్రజలను ఆశ్చర్యాని కలిగిస్తుంటే సివిల్ సప్లై అధికారులు మాత్రం మాకు ఏమీ సంబంధం లేదంటూ వచ్చి రాసుకున్న రిపోర్టును జాయింట్ కలెక్టర్ కి అందిస్తామని తెలియజేశారు అధికారులు ఇచ్చిన సమాధానంతో రైతులు మరియు బాధితులు అసంతృప్తి చెందారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం పలు అనుమానాలకు తావిస్తోంది. వారికి అందాల్సిన ముడుపులు సకాలంలో అందటం వలన రైతు కష్టాలు విలువ తెలియడం లేదని కొందరు వాపోతున్నారు. అధికారులు ఇకనైనా దృష్టి సారించి రైతుల కష్టానికి తగిన ఫలితం చేకూర్చాలని వాపోతున్నారు. చదువు సంధ్య కలిగిన వారి దగ్గరే అక్రమాలకు పాల్పడుతుంటే చదువురాని రైతుల పరిస్థితి ఏమిటి అని మండల కేంద్రంలో విభిన్న రీతిలో విభిన్న రకాలుగా చర్చనీయాంసం అవుతుంది. ఇకనైనా సివిల్ సప్లై అధికారులు నిద్రమత్తు వీడి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఇచ్చిన సమాధానంతో అసంతలు చేసింది రైతులు ఉన్నతాధికారులను కలవటానికి సంసిద్ధమవుతున్నారని సమాచారం.

## తారు వేయాలని రాకపోకల నిలుపుదల



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్): టేకులపల్లి మండలం పెత్రంచెలక స్టేజి నుంచి కారేపల్లి తండా వరకు ఉన్న రోడ్డులో తారు పరువాలని కోరుతూ శుక్రవారం స్థానికులు ఆందోళన చేపట్టారు. ఉన్న రోడ్డును తీసేసి కంకర పరిచి తారు వేయక పోవడంతో కంకర తేలి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చేపట్టారు. వచ్చి పోయే వాహనాలతో దుమ్ము ఎగిసిపడి పెత్రంచెలక స్టేజి, ఎర్రాయిగూడెం స్టేజి గ్రామస్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. తారు వేసేందుకు తీసుకొచ్చిన యంత్రాలను ఎందుకు తరలించారని స్థానికులు ప్రశ్నించారు. బోడు నుంచి వచ్చే వాహనాలను నిలుపుదల చేసి నిరసన వ్యక్తం చేశారు.

## సూర్య దినపత్రిక డైరీ ఆవిష్కరించిన ఎస్సై రమేష్ కుమార్

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్



సూర్య దినపత్రిక వార్షిక డైరీ ని కూసుమంచి ఎస్ఐ రమేష్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా ఉంటూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించడంలో సఫలం అయిందన్నారు.మున్ముందు ఇదే పంథాను అనుసరిస్తు పత్రిక ముందుకు సాగాలని ఆయన అభిలషించారు. సూర్య దినపత్రిక సీనియర్ పాత్రికేయుడు ఇరుగు శ్రీను ను ఆయన అభినందించారు.

# కుంజా ఎర్రన్నకు విప్లవ జోహార్లు

**-సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పంథా)**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మటన్ లంక గ్రామానికి చెందిన కుంజ ఎర్రన్న శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈ మరణ వార్త తెలిసి సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల, గ్రామ నాయకులు హుటా, హుటిన మటన్ లంక చేరుకొని భౌతిక కాయానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపందా రాష్ట్ర నేత నాయిని రాజు, పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం లు మాట్లాడుతూ గుండాల మండలం మటన్ లంక గ్రామ నివాసి అయినా ఎర్రన్న ఎమర్జెన్సీ చీకటి రోజులలో అజ్ఞాత దళాలను కంటికి రెప్పలా కాపాడడంలో ప్రముఖ పాత్ర పోషించారనిన్నారు. ఆదివాసి, గిరిజనులు, గిరిజనేతర పేద ప్రజలకు అండదండగా ఉంటూ వారి హక్కుల సాధనకై ఎన్నో ఉద్యమాలను నిర్వహించారని, నాటి ప్రజాపందా పార్టీలో కీలకపాత్ర పోషించారని అన్నారు. బాటన్న, కోటన్న, కొండన్న, సుబ్బన్న, దొరన్న, ధర్మన్న , ఎల్లన్న దళాలకు చీకటి రోజుల్లో చిన్ని తమ్ముడుగా, వెలుగు దీవిటిగా ,కంటికి రెప్పలా కాపాడుతూ ఎన్నో రోజులు దళాలతో గడిపిన చరిత్ర ఉందన్నారు. ఉద్యమం బలహీన పడుతుందని భావించి లింగన్న, తన అల్లుడు శంకరన్న లను అజ్ఞాతంలోకి పంపించిన చరిత్ర ఎర్రన్న దన్నారు. ఎర్రన్న పోరాట పటిమను కుటుంబ సభ్యులు కల్లారా చూసి నేటికీ ,నాటి ప్రజాపంథా నేటి సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) లోనే కొనసాగుతున్నారని అన్నారు. ఎర్రన్న నాటి నుంచి తుది శ్వాస విడిచే వరకు తను నమ్మిన సిద్ధాంతాన్ని ఆశించిన లక్ష్యం కొరకు అదే జెండాను అదే మార్గాన్ని వీడ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) పార్టీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంశంకర్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, పార్టీ నాయకులు వాంకుడోత్ అజయ్, అజ్మీరా బిచ్చా , పూనెం మంగయ్య, కోడూరి జగన్, పూనెం లక్ష్మయ్య, కుంజ నరేష్, ఎదలపల్లి ఆజాద్, ధారావత్ ఆల్యా, ధరావత్ మోహన్, ఈసం సమ్మన్న, గొగ్గెల భరత్, ఏడుళ్ళ రామనాథం, పాపయ్య, పూనెంకృష్ణ, కొమరం శ్రీను, వూకే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదు

**– డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి....**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** – బాలికలు అత్యుత్తమైన మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని డిప్యూటీ సీఈవో, భద్రాచలం మండల స్పెషల్ ఆఫీసర్ బి.నాగలక్ష్మి అన్నారు. భద్రాచలం గిరిజన గురుకులంలో శుక్రవారం నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్ ముగింపు వేడుకకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలికలు ఇప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా సమాజాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగుతారని తెలిపారు. తాను కూడ మారుమూల ఏజెన్సీ ప్రాంతం వెంకటాపురం మండలంలో జన్మించి గ్రూప్ –1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించా నని పిల్లలకు వివరించారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని వెల్లడించారు.అనంతరం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు మాట్లాడుతూపది రోజులపాటు నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రాం తమ పాఠశాల పిల్లలకు ఎంతగానో ఉపకరించిందని తెలిపారు. ఇటువంటి ప్రోగ్రామ్స్ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు దోహదపడతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సరస్వతి, వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రామ్ కౌన్సిలర్లు వంశీక, శైలజ, హారిక, చైత్రిక, జాహ్నవి,ప్రియ, మనోజ, స్వాతి, కాత్యాయని, సోనాలి, సాయి శృతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు

**–నూతన ప్రభుత్వం గత పాలకుల తప్పిదాలు చేయొద్దు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు ఎంబర్స్మెంట్ చార్జీలు విడుదల చేయాలని ఏఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వరక అజిత్ డిమాండ్ చేశారు .శుక్రవారం పాల్వంచ పట్టణంలోని చంద్ర రాజేశ్వరావు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న రూ 7800 కోట్ల స్కాలర్షిప్స్ , ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యారంగంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయ పోస్టులు, ఉపాధ్యాయేతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉన్నత విద్యలో టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా ట్యూషన్ ఫీజు,మెస్ ఫీజులు రావట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ ,10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ అందించాలని, జిల్లాలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మండల కేంద్రాల్లో లేని చోట ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో,నాయకులు రాజు, మధు, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న మణుగూరు ఐటిఐలో అప్రెంటిస్ మేళా

**– ప్రిన్సిపల్ బడుగు ప్రభాకర్**



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–. ఈనెల 12న మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఐటిఐ పూర్తి చేసుకున్న యువతి యువకుల కోసం నిర్వహిస్తున్న అప్రెంటిస్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అప్రెంటిస్ మేళా కోసం భద్రాద్రి జిల్లా లోని సింగరేణి కాలారీస్ ఐటీసీ బీపీల్, ఫీమకేం, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నట్లు తెలిపారు. అయితే ఐటిఐ పూర్తి చేసి అప్రెంటిస్ చేయని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దానాధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్యాడ్స్, పెన్నులు పంపిణీ



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–.మణుగూరు గర్ల్స్ హైస్కూల్లో 50 మంది 10వ తరగతి విద్యార్థులకు దానధర్మ ట్రస్టు గంట రాధా ఆధ్వర్యంలో పెన్నులు, పాడ్స్ను శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా విద్యార్థులతో మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు గురించి ఆందోళన చెందొద్దు అని ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, ఇంగ్లీషు ఉపాధ్యాయులు డాక్టర్ మీరా హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మాహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్స వాన్ని టేకులపల్లి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని బేతంపూడి గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ కూలీలకు అధికారులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, ఎంపీఓ గణేష్ గాంధీ, ఏపీవో కాలంగి శ్రీనివాస్ ,ఈసీ తిరుపతయ్య, ఎఫ్ ఏ భద్రం, బోడు గ్రామపంచాయతీ కార్యదర్శి రేల బాలకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరి, ఎఫ్ఏ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాలను సన్మానించిన పాల్వంచ మండల ప్రజాప్రతినిధులు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు ను పాల్వంచ మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు సన్మానించారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో శుక్రవారం సొసైటీ డైరెక్టర్లు భూక్యా కిషన్, చౌగాని పాపారావు, ఎంపీటీసీ లు భూక్యా శంకర్, ఉంద్రాతి రవి, నాగారం ఉప సర్పంచ్ చందు, పెద్దమ్మగుడి డైరెక్టర్ ఆడెపు చిన్న వెంకట్రామయ్య, తవిశలగూడెం ఉప సర్పంచ్ లింగం శ్రీను తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కొత్వాల కు బొకే ఇచ్చి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో చిన్నంశెట్టి లక్ష్మీనర్సయ్య, వెంకన్న, శ్రీశైలం, బాలు, తదితరులు పాల్గొన్నారు.



# తొలగించిన వార్డ్ బాయ్ లకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గా ఉపాధి కల్పించాలి




**-ఐఎఫ్‌టియు నేత మంగీ లాల్**

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- పర్మినెంట్ వార్డు బాయ్ ల నియామకంతో ఉపాధి కోల్పోయిన సింగరేణి ఏరియా హాస్పిటల్ పరుగు సేవల వార్డ్ బాయ్ లను సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా సర్దుబాటు చేయాలని ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఏరియా జిఎం దుర్గం రాంచందర్ కి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పురుగు సేవల వార్డు బాయ్ లుగా ఏడు మస్టర్లకు గాను 9 మంది ఉపాధి పొందే వారిని పర్మినెంట్ వార్డ్ బాయ్ ల నియామకంతో వీ రు ఉపాధి కోల్పోయారన్నారు. ఇందులో ఏడుగురు వేర్వేరు పనులు చూసుకున్నారని ఇంకా ఇరువురు మిగిలారని వీరిని సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఖాళీలలో సర్దుబాటు చేయాలని కోరారు. కరోనా సమయంలో సైతం వారు వ్యాధిగ్రస్తులకు సేవలు చేశారని గత ఎనిమిది నెలలుగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని , సింగరేణి యాజమాన్యాన్ని పని చూపించమని ప్రాధేయ పడుతున్నారన్నారు. మానవతా దృక్పథంతో సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా వారిని సర్దుబాటు చేయాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యానికి ఉందని ఆయన అన్నారు. సీనియర్ సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్ ని కూడా కలిశామని యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వార్డ్ బాయ్ లు విద్యా సాగర్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# వెంకటలక్ష్మి పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-. మండలపరిధిలోని గుట్ట మల్లారం గ్రామంలో బుర్ర వెంకటలక్ష్మి షుజారవరం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి ఇంటి వద్దకు వెళ్లి ఆమె పార్థివదేహానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చే ధైర్యం చెప్పారు. నిబలులర్పించిన వారిలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# బస్ డిపోను సందర్శించిన కరీంనగర్ ఈ డి రఘునాథ రావు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - కరీంనగర్ ఈ.డి రఘునాథ రావు ఇల్లందు బస్ డిపోను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేడారం జాతర పనులను పర్యవేక్షించిన డిపోను సందర్శించినట్లు తెలిపారు. మేడారం జాతరకు అన్ని సదుపాయాలను సమకూర్చామని తెలిపారు. జాతరకు వెళ్లు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని స్థానిక అధికారులను ఆయన ఆదేశించారు. ఇల్లందు డిపోకు అదనంగా క్రొత్త ఎక్స్‌ప్రెస్ బస్సుల కోసం ప్రయాణికులు, అధికారులు అడుగగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. డిపో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు, ఇల్లందు డిపో ఇంచార్జి బిఎస్.రాణి డిపో సిస్టం సూపర్వైజర్ వేమూరి నాగరాజు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలి

**-ఉపముఖ్యమంత్రి కి వినతి పత్రం అందించిన ఐఎఫ్టియు ప్రతినిధి బృందం.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ శుక్రవారం హైదరాబాదులోని ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కును ఐఎఫ్టియు బృందం ప్రతినిధులైన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పిఎస్‌సిడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలిలు కలసి వినతిపత్రం అందించి సమస్యలను వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా సింగరేణి బొగ్గు కాటాల వద్ద పనిచేస్తున్న బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి వారికి ఇస్తున్న వేతనాలు పెంచాలని ఇతర సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. ఒక పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే జీతంతో పదిమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారని, తద్వారా సింగరేణిలో కోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయని, ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు నామమాత్రపు వేతనాలు చెల్లిస్తున్నారని వారు తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిందని గుర్తు చేశారు.పండగలకు,జాతీయ పండుగలకు మస్టర్తో కూడిన సెలవులు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు ఖాళీ కోటర్స్‌ను ఇవ్వాలని తెలిపారు.బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు సింగరేణిలో మొదటి తరం కార్మికులని ఈ కార్మికులకు ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర శాసనసభలో లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని చర్చ జరిగినప్పటికీ కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.వెంటనే కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలతో పాటు ఇతర చట్టబద్ధహక్కులు సింగరేణి యాజమాన్యం కల్పించే విధంగా చూడాలని కోరారు. ఉపముఖ్యమంత్రి బట్టిని కలిసిన ప్రతినిది బృందంలో రాజబాబు, రాంబాబు, మేకల శ్రీను, సైదులు, బాలు, నరేష్, ప్రణయ్,లింగమూర్తి పాల్గొన్నారు.

# నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**-ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దూస జనార్ధర్ ఇల్లందు న్యాయవాదుల కొరకు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన నూతన క్రిమినల్ చట్టాల కాంపెండియం బుక్స్ ను కోర్టు ఆవరణంలో శుక్రవారం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి చేతుల మీదుగ ఆవిష్కరించారు.అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్ మాట్లాడుతూ నూతన క్రిమినల్ చట్టాల బుక్స్ ను తెలంగాణ బార్ కౌన్సిల్ నెంబర్ దూస జనార్ధన్ ఇల్లందు న్యాయవాదులకు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి బార్ తరపున ధన్యవాదాలు తెలిపారు.నూతన చట్టాలపై సీనియర్, జూనియర్ న్యాయ వాదులందరూ అవగాహన కల్పించుకోవాలని , నూతన చట్టాల పై పట్టు సాధించాలని కోరారు. తదనంతరం సీనియర్ న్యాయవాదులైన ఎన్. మల్లికార్జునరావు , ఎన్. చెన్నకేశవరావు, ఎస్వీ. నరసయ్య, దంతాల ఆనంద్ , పెద్దూరి నరసయ్య, చేతుల మీదుగా జూనియర్ న్యాయవాదులకు నూతన క్రిమినల్ చట్టాల బుక్స్ అందజేసారు . ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సువర్ణపాక సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భుక్య రవికుమార్ నాయక్ , జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్ ,ట్రెజరర్ కే. ఉమామహేశ్వరరావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ సిబ్బంది సమస్యల పరిష్కారనికై వినతి



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం డిపోలో వివిధ సెక్షన్లలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కొత్తగూడెం డిపో మేనేజర్ కి టిఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శామ్యూల్, కార్యదర్శు జకోబ్ డిపో మేనేజర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం వలన విపరీతమైన రద్దీ ఏర్పడినందున ఇల్లందు, ఖమ్మం రోడ్లలో తిరుగుతున్న పల్లె వెలుగు సింగల్ క్రూ డ్యూటీలను, గతంలో మాదిరిగా భద్రాచలం, విజయవాడ డ్యూటీలను ఎస్/ఆఫ్ డ్యూటీలుగా మార్చాలని కోరారు. చార్ట్ కౌన్సిలింగ్ లో ఏర్పడిన సమస్యల నివారణ దృష్ట్యా మరల కౌన్సిలింగ్ నిర్వహించాలని, కొత్తగూడెం, పాల్వంచ బస్టాండ్ లో స్టేషన్ మేనేజర్ ను నియమించాలని, డిఎం ఆఫీస్‌లో తగినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరామన్నారు.డిపోలో తగినంత మంది డ్రైవర్లు, కండక్టర్లు లేని కారణంగా బలవంతంగా డీడీలు, ఓసి, ఎస్ఓసి డ్యూటీలు చేయించవలసి వస్తుందని, సిబ్బంది అనారోగ్య సమస్యలకు గురైనా లేక అత్యవసర సమస్య వచ్చినా సిక్, సెలవు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో ఉద్యోగులు మానసికంగా సమస్యలు ఎదుర్కొంటునందున తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపమన్నారు.డ్రైవర్లు, కండక్టర్లకు 12, 20 సంవత్సరాల ఇంక్రిమెంట్లు సకాలంలో ఇప్పించాలని డిమాండ్ చేసారు. అద్దె బస్సులు షెడ్యూల్స్ వల్ల కూడా పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నందున వీటితోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పై సమస్యలను అధికారుల దృష్టి కి తీసుకెళ్లామని తెలిపారు.

# టీఎస్ యుటిఎఫ్ జిల్లా సమావేశాలను జయప్రదం చేయండి



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–** ఫిబ్రవరి 4వ తేదీన నెలకొండపల్లి లో జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా స్థాయి విస్తృత కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని చింతకాని మండలం అధ్యక్షుడు శ్రీ తోటకూరి శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి ఉదారపు నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు శుక్రవారం రోజు నాగులవంచ ఉన్నత పాఠశాల, మరియు ప్రాథమిక పాఠశాల మరియు చిన్న మండవ, సీతంపేట పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాస్థాయి విస్తృత కమిటీ సమావేశాలకు ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మరియు రాష్ట్ర నాయకులు చావా రవి దుర్గాభవాని హాజరవుతారని తెలియజేశారు. విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యలను ఈ సమావేశాల్లో చర్చిస్తారని అనేక తీర్మానాలు చేస్తారని తెలియజేశారు ఈ సందర్భంగా విద్యా కమిషన్ను కూడా నియమించాలని కోరారు . ఈ కార్యక్రమంలో. వి కృష్ణ, కె. విజయ, కె. సునీల్ కుమార్, టి. కృష్ణవేణి, పి.ఎ.ఎమ్. ఉషా దేవి, కె. కవిత, ఎస్. సుచేత, ధర్మరాజు ఆదాము అంజాద్ ఖాన్ పి నాగేశ్వరావు ఎం నాగేశ్వరావు జెట్టి రాంబాబు నాగులంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె వెంకటేశ్వర్లు , హరికృష్ణ, శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## రావికంపాడు రంగోడుకుంట విచారణ ముమ్మరం

### మాకు న్యాయం చేయండి సారూ



కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (2) :మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల రావికంపాడులో రంగోడుకుంట చెరువు గతంలో రైతులు పర్యవేక్షణలోనే ఉందని, కానీ గత సంవత్సరం నుండి చెన్నూరు గ్రామపంచాయతీ కి సంబంధించి, అట్టి చెరువును సొసైటీ కి అందజేశారని, ఆ చెరువుచుట్టు ప్రక్కల ఉన్న ఉన్న భూ హక్కు ధరలు (రైతులు) కోర్టును ఆశ్రయించగా , కోర్టు స్టే ఇచ్చిందని రైతులు తెలిపారు. ఇట్టి విషయం పై, మండల తహసిల్దార్ సాంబశివుడు వివరణ కోరగా , రంగోడుకుంట చెరువు చుట్టు ప్రక్కల ఉన్న భూ హక్కుదారులు నుండి శుక్రవారం తహసిల్దార్ వారి సిబ్బంది హుటాహుటిన రావికంపాడు గ్రామానికి వెళ్లి వారి ఇరువురు రైతుల వద్ద ఉన్న పాత పాసుబుక్కులు, వారి వద్దవున్న దస్త్రాలు స్వాధీనం చేసుకుని పాత రెవిన్యూ రికార్డులు పరిశీలించిన తదుపరి ఇట్టి విషయం పై ఉత్తర్వులు వెంటనే అందజేస్తానని తాసిల్దార్ రైతులకు సమాధానం ఇచ్చారని , ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో , తహసీల్దార్ సాంబశివుడు ఆర్ ఐ స్టాలిన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ గ్రామ సర్పంచ్ ,పసుమర్తి మోహనరావు, చిరసాని జమలయ్య, కె.వి.ఆర్ నడిపల్లి రాజేష్ ,రావూరి వెంకటేశ్వరరావు , వల్లబోయిన రామయ్య వల్లబోయిన రామనాథం, ,షేక్ సోనీ

## కలకోట, బ్రాహ్మణపల్లి లో పశు వైద్య శిబిరం విజయవంతం

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాల హైదరాబాద్, జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఖమ్మం వారి ఆధ్వర్యంలో "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరాన్ని శుక్రవారం మండలంలోని కలకోట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో నిర్వహించారు. శిబిరంలో ప్రధానంగా ఉచిత మందులు, మినరల్, మిక్చర్, పేడ మరియు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాల అధ్యాపకులు కలకోట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు జునోసిస్ వ్యాధులు (జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు) రేబిస్, ఈ వ్యాధి కుక్కల నుండి మనుషులకు వస్తుందన్నారు కుక్కలను పెంచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కుక్కలకు సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు, కుక్క కరిసిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ప్రొపెసర్ డా. ఉదయ్ కుమార్, డా. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ప్రొఫెసర్ అనుమోలు విజయ్, డా. భాను, డా. పందరి బాబు, మండల పశు వైద్యులు డా. అన్వేష్, సిబ్బంది గోపాల్, శ్రీకాంత్, నాగేంద్ర కుమార్, చిన్నయ్య, ఉమాదేవి, ప్రసాద్, నాగేశ్వరరావు, అశోక్, వాసు, నాగుల మీరా, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సురేష్, కరీం, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ పదవి ఎంతో ఉన్నతమైనది



**ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య.**

కామేపల్లి సూర్య మేజర్. తాళ్లగూడెం గ్రామంలో పంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు. సభలో సర్పంచ్ లకావత సునీత ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య చలమర్తి రామస్వామి కో ఆప్షన్ సభ్యుడు ఏపూరి పెద్ద మల్లికార్జున్ మల్టీపర్పస్ వర్కర్ పెరుగు వెంకటేష్ పుచ్చకాయల ప్రభాకర్ సత్కరించి సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య పల్లె దావకాన వైద్యురాలు జరపల తనుషా ప్రధానోపాధ్యాయుడు జి విద్యాసాగర్ లీలావతి వినోద మోహన్ రావు విజయలక్ష్మి పంచాయత్ సెక్రటరీ భూక్య వెంకటేష్ గ్రామ పెద్దలు పుచ్చకాయల రామస్వామి బొల్లు రాఘవయ్య బొల్లు జనార్ధన్ వెనకపాటి హనుమంతు నల్లమోతు శ్రీను నల్లమోతు నగేష్ పుచ్చకాయల శేషయ్య పుచ్చకాయల వెంకటకృష్ణ పుచ్చకాయల కోటయ్య తుపాకుల రమేష్ తెల్లబోయిన సురేష్ కంపసాటి కోటేష్ వేముల కోటేశ్వరావు సింగం వెంకన్న పుచ్చకాయల శీను మిషన్ భగీరథ నాగరాజు గోకర ఉపేంద్ర నల్లమోతు బసవయ్య నల్లమోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం

### వియ్యం బంజర్ ఎస్సై వెంకటేష్.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్**...కోడి పందాలు, పేకాట, జూదం, గాంజ వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వియ్యం బంజర ఎస్సై కే. వెంకటేష్ హెచ్చరించారు. వియ్యం బంజర్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ కే. వెంకటేష్ శుక్రవారం పెనుబల్లి మండల పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెనుబల్లి మండలం పరిధిలో కోడి పందాలు, పేకాట తరచుగా నిర్వహిస్తున్నారని సమాచారం పోలీసు శాఖకు ఉన్నదని పోలీస్ కమిషనర్ ఆదేశాలతో పేకాట, కోడి పందాలు, వినియోగం, అమ్మకాలు నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. కాలేజీలు, స్కూల్స్ వద్ద పోకిరిల ఆగడాలు తమ దృష్టికి వచ్చిందని పోకిరిల ఆగడాలను అరికట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.. మైనర్లు బైక్లను నడిపితే బైక్లను సీజ్ చేసి వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కోడిపందాలు జోదం గంజాయి వంటి చట్ట వ్యతిరేక చర్యలు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు ఉంచబడుతాయని

## చెన్నూరు గ్రామానికి ప్రత్యేక అదికారిగా కల్లూరు తహసిల్దార్ సాంబశివుడు నియామకం

### – చెన్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాంబశివుడుకు శాలువాలతో



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (2) :** మండల పరిధిలోని చెన్నూరు గామానికి మండల తశీల్దార్ సాంబశివుడు ప్రత్యేక అధికారిగా భాధ్యతలు చేపట్టారు. అందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి మోహన్రావు, రావూరి వెంకటేశ్వరరావు ,నడిపల్లి రాజేష్ , మాదాల గోపాలరావు, వల్లబోయిన రామయ్య, కృష్ణంరాజు, కె వి ఆర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి మోహనరావు, రావూరి వెంకటేశ్వరరావు ,నడిపల్లి రాజేష్ ,మాదాల వెంకటేశ్వరరావు ,రామయ్య, కృష్ణంరాజు ,కె విక్ఆర్ చెన్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లు నందిని విక్రమార్కకు పార్లమెంట్ సీట్ కేటాయించాలి



చింతకాని సూర్య మేజర్ న్యూస్: –రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని కి కేటాయించాలని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా మల్లు భట్టి విక్రమార్క కి ఎన్నికల సమయంలో చేదోడు వాదోడుగా ఉంటూ మధిర నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిందని తెలిపారు బట్టి విక్రమార్క రాష్ట్ర పార్టీ బాధ్యతలు చేపట్టి నియోజకవర్గం అన్నీ తానే పార్టీని ముందుండి నడిపించాలని అన్నారు. అంతేకాకుండా అమ్మ ఫౌండేషన్ పేరుతో జిల్లాలోని అనేక ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని కరోనా వంటి సందర్భాలలో కూడా నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటూ నిత్యవసర సరుకులతో సహా పలు రకాలుగా అందించే కార్యక్రమంలో ఆమె ముందుంది అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా సీటును నందిని విక్రమార్క కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్టీ అధిష్టానానికి బహుమతిగా అందజేస్తామని వారు అన్నారు.

## పండ్రేగుపల్లి సర్పంచ్ కి ఘనంగా సన్మానం



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్: –పండ్రేగుపల్లి గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది సర్పంచ్ ఓబినబోయిన అమరయ్యకి శుక్రవారం ఘనంగా సన్మానించారు. నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ పాము సిల్వరాజ్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో సర్పంచ్ ఓబినబోయిన అమరయ్యతో పాటు,వైస్ సర్పంచ్ షేక్ తాజుద్దీన్, వార్డ్ మెంబర్లు నూర్జన్, షేక్ మీరాబీ, బలంతు శిరీష, సూరంపల్లి రామయ్య, బలంతు వెంకటి, ధారావత్ రవి సభ్యులకు శాలువలను కప్పి సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఓబినబోయిన అమరయ్య మాట్లాడుతూ తమ పదవీ కాలంలో సహరించిన గ్రామస్తులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీకి ప్రభుత్వం నిధులు విడుదలలో జాప్యంతో అనేక ఇబ్బందులు పడ్డా ప్రజలకు ఇబ్బంది లేకుండా పని చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ పాము సిల్వరాజ్ ,పోలంపల్లి శ్రీను, ఓబినాబోయిన పుల్లయ్య, షేక్ సొందు, ఎం.నాగేశ్వరరావు, పాము గోపయ్య, బలంతు గురవయ్య, సేటు బాబు, జానీమియా, బాబు, ఖాసిం, షేక్ జానీమియా,గాజులు దేవేందర్, రాంబాబు, గౌస్ ఉద్దీన్,చారి, గుంటి ఉప్పులి, ముస్తఫా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో వధువుకి తులం బంగారం

**ఎమ్మెల్యే మట్టా రాగమయి**
**కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
రానున్న రోజుల్లో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1 లక్ష 116 తో పాటు తులం బంగారం నూతన వధువుకు అందిస్తుందని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పెనుబల్లి మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తహసిల్దార్ గంటా ప్రతాప్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని 26 కళ్యాణ లక్ష్మి, 3 షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 29,03,364 చెక్కులను ఎమ్మెల్యే రాగమయి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణి లక్ష్మి పథకం నిరంతరంగా జరుగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఖజానా ఖాళీ చేసిందని సీఎం రేవంత్ రెడ్డి నిధులను సమకూర్చి కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల హామీల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా లబ్ధిదారులకు రూ.1,00,116 చెక్కుతో పాటు తులం బంగారం నూతన వధువుకు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, తహసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో డి. శ్రీనివాస్, వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్, వంగ విజయ కుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పంది వెంకటేశ్వర రావు, కాక వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, అలుగోజు చిన్నస్వామి, షేక్ కరిముల్లా, మిట్టపల్లి కిరణ్ కుమార్, దొంతు మాధవ,రాజబోయిన కోటేశ్వరావు, వసుమర్తి విశ్వనాథ్, పిల్లి నవజీవన్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా దామోదర్, మామిళ్ళ సత్యనారాయణ, మల్లెల రాజా, గోదా చెన్నారావు, చీకటి చిన్న నరసింహారావు, ఇతర మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా





కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (2) :పట్టణం లోని రైతు వేదిక లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు 38 లక్షల 28 వేల రూపాయల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 20 మంది కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు , గాను 13 మంది షాది ముబారక్ లబ్ధిదారులకుగాను చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అశోక చక్రవర్తి, తహసిల్దార్ పులి సాంబశివుడు, నారాయనవరపు శ్రీనివాసరావు, పసుమర్తి చందద్రావు ,ఎంపీడీవో రవికుమార్, ఎంపీటీసీలు కొండూరి కిరణ్ కుమార్, గోపిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందద్రావు, భాగం ప్రభాకర్ చౌదరి, పాపభత్తిని నగేష్,పరిమి భరత్, కె వి ఆర్, ఎస్ కే యాకుబ్ అలీ బైర్ల కాంతారావు,గోపాలస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్తుపల్లి రూరల్ సీఐగా ఎన్ వెంకటేషం

### బాధ్యతలు చేపట్టిన రూరల్ సీఐ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎన్ వెంకటేషం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సత్తుపల్లి సిఐగా విధులు నిర్వర్తించిన సిఐ హనోక్ సాధారణ బదిలీలలో భాగంగా హైదరాబాద్ డిఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారు. డిఐజి ఆఫీసులో విధులు నిర్వహించిన సీఐ వెంకటేశం సత్తుపల్లి రూరల్ సిఐగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట యాదవుల ఆందోళన



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-ముదిగొండ రెవెన్యూ పరిధిలో తమ స్వాధీనంలో ఉన్న భూమిలో కొంతమంది ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టి ఆక్రమించుకున్నారని అట్టి భూమిని వెలికి తీయాలని శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట యాదవులు ఆందోళన చేపట్టారు. రైతులందరూ కలిసి ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ముదిగొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 179లో 21 మంది యాదవులకు పాస్ పుస్తకాలు ఉన్నాయి. ఆ భూమిలో కొంతమంది ఫ్యాక్టరీ యజమానులు నిర్మాణం చేపట్టి ఇది మా భూమి అని బెదిరిస్తూ ఆక్రమించుకున్నదే కాక ఇంకా మా భూములలో రాకపోకలు చేస్తూ మమ్ములను బెదిరిస్తున్నారని వారు ఆందోళన చేపట్టారు.సర్వేనెంబర్ 179 ని మండల సర్వే చేసి హద్దులు ఫిక్స్ చేసి ఉన్నారు. కొంతమేర నిర్మాణాలు చేపట్టి ఆక్రమణకు గురైంది ఆక్రమణకు గురైన భూమిని వెలికి తీయాలని వారు డిమాండ్ చేశారు. మా భూమి నుండి రాకపోకలు చేస్తూ అక్కడ ఎటువంటి గవర్నమెంట్ నక్ష డొంక లేనప్పటికీ రహదారి నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని నిర్మాణం చేపడితే ఆందోళన ఉధృతి చేస్తామని వారు పేర్కొన్నారు .పారిశ్రామిక ప్రాంతంలో ఆక్రమణకు గురైన తమ భూమిని వెలికితీయాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాక కొంతమంది భూమిని ఆక్రమించుకుని గ్రానైట్ ఫ్యాక్టరీలు నిర్మించుకున్నారని వాటిని తొలగొంచి తమ భూమిని తమకు అధికారులు తిరిగి ఇప్పించాలన్నారు కోరారు. గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని వారు కోరారు. అనంతరం ఆర్డీవో,ఎస్సై, అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

### ఖమ్మం - స్టాఫ్ నర్స్ గా ఎంపికైన ఎంపీటీసీ బలుసుపాటి సుజాత



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్** ఫిబ్రవరి 2 రఘునాథపాలెం మండలం కోయచలక, రేగుల చలక ఎంపిటిసి సభ్యురాలు బలుసుపాటి సుజాత కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి స్టాప్ నర్స్ ఉద్యోగం సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించారు ఉద్యోగ నియామక పత్రాన్ని ఆమె ఇటీవల అందుకున్నారు. ఎంపీటీసీ స్థానానికి రాజీనామా చేయనున్నట్లు తెలిపారు. కోయచలక, రేకులుచలక కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి స్టాప్ నర్సుగా సెలెక్ట్ అయిన శుభ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, కోయచలక మాజీ సర్పంచ్ మేళ్లచెరువు, రాంప్రసాద్ ఎండపల్లి సత్యం, ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, చెరుకూరి ముత్తయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు, తోట పుల్లయ్య, బలుసుపాటి యేసయ్య, శేషయ్య, అయోధ్య, బెల్లంకొండ విశ్వనాథం, నకరికంటి రాము, కలకోట శ్రీకాంత్, నరసింహారావు, ఎంపీటీసీ భర్త బలుసుపాటి నాగేశ్వరరావు తదితర గ్రామ నాయకులు పాల్గొని అభినందనలు తెలియజేశారు



## టియస్ యుటియఫ్ సభను విజయవంతంచేయండి

### - బీ. శ్రీనివాసరెడి

**వైరాసూర్యమేజర్ న్యూస్:** టి యస్ యు టి యఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశానికి ఫిబ్రవరి 4 ఆదివారం యమ్ ఎ కె దత్ ప్రాంగణం ( సీతారామ ఫంక్షన్ హాల్) నేలకొండపల్లి సమావేశానికి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వైరా, టి యస్ డబ్ల్యు ఆర్ యస్ వైరా మరియు వివిధ పాఠశాల ల ను సందర్శించి ఉపాధ్యాయుల ను ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరుతు ఆహ్వానం అందించారు ఈ సభకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి యమ్ ఎల్ సి నర్సిరెడ్డి. పాల్గొని విద్యా రంగ సమస్యల పై చర్చించి పరిష్కరించేవిదంగా ప్రయత్నం చేస్తారని దీనికి అందరూ ఉదయం 9 గంటల కల్లా హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో టి యస్ యు టి యఫ్ వైరా మండల శాఖ అధ్యక్షుడు బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జి రామక్రిష్ణ ఉపాధ్యక్షులు సైదులు, అనితా దేవి , బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరి, సరస్వతి, చైతన్య భారతి, రామలక్ష్మి, రమాదేవి, తులసి పాల్గొన్నారు.



# దక్షిణ భారత బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేసుకున్న రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థినిలు

**-అభినందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ వి.పి.గౌతమ్**



ఖమ్మం, సూర్య,(మేజర్ న్యూస్) : స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్ విద్యార్థినిలు డి.శ్రీవల్లి, 9వ తరగతి జి.గాయత్రి, 9వ తరగతి దక్షిణ భారత స్థాయిలో జరిగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపించి సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేసుకొని జాతీయ స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు పోటీలో నిలచిన రెజొనెన్స్ స్కూల్ విద్యార్థినిలను ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ వి.పి.గౌతమ్ జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ జిల్లా సైన్స్ అధికారి శ్రీ జగదీష్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్రమైన పోటీని ఎదుర్కొని బేబి మానిటరింగ్ సిస్టమ్‌తో ఎంతోమంది తల్లిదండ్రులకు తమ శిశువులను పర్యవేక్షించుకొనే గొప్ప సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సెన్సార్లను కనిపెట్టి ఇంత చిన్న వయసులోనే సైంటిఫిక్ ఆలోచనలతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకొని జిల్లాకు గౌరవం తీసుకరావడం గొప్ప విషయం అంటూ విద్యార్థి దశలోనే సైంటిఫిక్ అప్రోఛ్‌తో సామాజిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనేలా ప్రయత్నాలు చేస్తూ ఉండాలంటూ విద్యార్థులను దక్షిణ భారత బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు వెళ్లేలా మంచి అవకాశాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ యాజమాన్యాన్ని అభినందిస్తూ జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కూడా శ్రీవల్లి గాయత్రిలు ఎన్నిక కావాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ దక్షిణ భారత బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ బహుమతి సాధించిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థినిలను అభినందించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, దక్షిణ భారత బాలల వైజ్ఞానికి ప్రదర్శనలో తృతీయ స్థానాన్ని పొంది జాతీయ స్థాయి బాలల వైజ్ఞానికి ప్రదర్శనకు పోటీలో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థినిలు నిలబడడం ఎంతో సంతోషాన్ని కలిగించిందంటూ ఉన్నత ఆశయాలతో నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యార్థులలో దాగిన అంతర్గత శక్తులను వెలికితీస్తూ విద్యను సామాజిక సమస్యలకు పరిష్కారాలను చూపే విధంగా నూతన ఆవిష్కరణలకు అనుకూలంగా విద్యాభోదన చేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలియజేస్తూ బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్ట్ తల్లిదండ్రులు తమ శిశువులకు, ఇంటికి దూరంగా ఉంటూ పనిచేస్తున్న ప్రదేశంనుంచే వారిని సెన్సార్ల ద్వారా పర్యవేక్షించుకుంటూ ధైర్యంగా వారి పనులను చేసుకొవచ్చని తెలియజేస్తూ ఎంతో ప్రతిభతో నూతన ఆలోచనలతో ఈ ప్రాజెక్టును రూపొందించిన డి.శ్రీవల్లి, జి.గాయత్రిలను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, సైన్స్ ఉపాధ్యాయులు పి.హరిబాబు బి.హరికృష్ణలు పాల్గొని విద్యార్థినులను అభినందించి ఆశీర్వదించారు.

## ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ : కలెక్టర్ వి.పి. గౌతమ్





ఖమ్మం ,సూర్య ప్రతినిధి ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థులు, హాజరును పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు సుజాత, మాధవి అంగన్వాడి టీచర్ కనకమ్మలను వివరాలు చెప్పగా నమోదులు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు మంచి బోధన అందించాలన్నారు. కిచెన్, స్టోర్ గదులను తనిఖీ చేశారు. వంటకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్ల సరఫరా, కూరగాయలు, కిరాణా సరకుల సరఫరా విషయమై అడిగి తెలుసుకున్నారు. స్టోర్ గదిలో పప్పు, కూరగాయలు,ఇతర వస్తువులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆవరణలో కూరగాయల పెంపకం గురించి అడిగి, స్థలం ఉన్నందున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## నూతన ఎస్సై ను కలసిన దళిత సంఘం నేత కొరకొప్పు రామారావు

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (2) :**



నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె షాకిర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రైవేట్, దళిత ఉద్యమ నేతలు. శాంతి, భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసు వారికి మా యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణా ప్రైవేట్ టీచర్స్ ఫోరం నేతలు , దళిత సంఘ నేతలు, కొరకొప్పు. రామారావు,ఎస్కే నాజీ, తేల్లూరు వెంకటరమణ, ఇనపనూరి వెంకన్న, ఇనపనూరి నరసింహారావు, ఇనపనూరి అర్జున్ రావు, ఆర్టీఐ యాక్టివిస్టు కేలోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుకు ఈనెల 6లోపు దరఖాస్తు చేసుకోవాలి

**ఇప్పటివరకు 53,463 మంది దరఖాస్తు చేసుకున్నారు**

**పార్లమెంట్ ఎన్నికలకు విడుదల చేసిన డ్రాఫ్ట్ లో 12,16,832 మంది ఓటర్లు ఉన్నారు**

**-విలేకరుల సమావేశంలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**



**ఖమ్మం,(సూర్య బ్యూరో ):** పట్టభద్రుల ఎమ్మెల్సీ కి పట్టభద్రులందరు ఈ నెల 6 లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత పై కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరు జాబితా సవరణ ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు జాబితా మొదటి నుండి రూపకల్పన చేయాల్సి ఉంటుందని అన్నారు. ఫారం-18 ద్వారా ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 24న డ్రాఫ్ట్ రోల్స్ ప్రదర్శించి, మార్చి 14 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, మార్చి 29న అభ్యంతరాలు పరిష్కరించి, ఏప్రిల్ 4 న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల తుది ఎలక్టోరోల్ పబ్లికేషన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 2021 ఎన్నికల్లో 87177 మంది పట్టభద్రులు నమోదుచేసుకోగా, ప్రస్తుతం ఇప్పటివరకు 53463 మంది దరఖాస్తు చేసినట్లు ఆయన అన్నారు. 107 పోలింగ్ కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ఎస్ఎస్ఆర్-2024 చేపట్టినట్లు, జనవరి 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకారం జిల్లాలో 1216832 మంది ఓటర్లు ఉండగా, దీనిలో 23124 చేర్పులు, 20435 తొలగింపులు చేసినట్లు ఆయన తెలిపారు. తొలగించిన ప్రతి ఓటరుకు సంబంధించి, సంబంధికులకు నోటీసు ఇచ్చి, ఫారం-7ద్వారా దరఖాస్తు స్వీకరించి, నిబంధనలు పాటిస్తూ, ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. శుక్రవారం నాటికి జిల్లాలో 1219521 మంది ఓటర్లుగా ఉన్నట్లు, ఇందులో 588362 మంది పురుషులు, 631072 మంది మహిళలు, 87 మంది ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. 18-19 సంవత్సరాల నూతన ఓటర్లు 37740 మంది ఉన్నట్లు, ఎలక్టోరోల్ పై అభ్యంతరాలు ఉంటే ఫారం-7 ద్వారా దరఖాస్తు చేయవచ్చన్నారు. జిల్లాలో 1455 పోలింగ్ కేంద్రాలు, ఒక అక్జిలరి పోలింగ్ కేంద్రం ఉన్నట్లు ఆయన తెలిపారు. క్రొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఈ నెల 15 నుండి ఎపిక్ కార్డులు అందుతాయన్నారు. ఎన్నికల నిర్వహణ ఎన్నికల కమీషన్ షెడ్యూల్ మేరకు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పెంపు

**- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): 2023-24 విద్యాసంవత్సరమునకు పోస్టుమెట్రిక్ ఉపకార వేతనములకు సంబంధించి దరఖాస్తు గడువు ను మార్చి నెల 31 వరకు పొడిగించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యస్.సి, యస్టీ, బి.సి, ఇబిసి, మైనారిటీ దివ్యాంగుల విద్యార్థుల వారి అర్హతలను బట్టి పోస్టుమెట్రిక్ కోర్సులు చదువుతున్న ఫ్రెష్ రెన్యువల్ అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తమ వివరములు ఈ-పాస్ వెబ్ సైట్ నందు ఉపకార వేతనములు మంజూరీ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యం వారివిద్యా సంస్థలలో చదువుతున్న అర్హత కలిగిన ఫ్రెష్ రెన్యువల్ విద్యార్థిని, విద్యార్థుల వివరములు ఈ - పాస్ వెబ్ సైట్ నందు సత్వరమే నమోదు చేయించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ఈ పాస్ వెబ్ సైట్ నందు నమోదు చేయించే పూర్తి భాధ్యత సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యందేనని పేర్కొన్నారు. అర్హత కల్గిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులు 2023-24విద్యా సంవత్సరానికిగాను %https://telanganaepass.cgg.gov.in% చేసుకోవాలనీ కోరారు. 2023-24సంవత్సరమునకు నమోదు చేసిన అర్హత కలిగిన యస్.సి విద్యార్థిని విద్యార్థుల హార్డ్ కాపీలు అన్ని ధ్రువ పత్రాలు జతపరిచి స్పైరల్ బైండింగ్ రూపంలో ప్రభుత్వం ప్రైవేటు కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యం వెంటనే జిల్లా యస్.సి. అభివృద్ధి అధికారికార్యాలయం, రూమ్ నెం.%బా%34, సెకండ్ ఫ్లోర్, కలెక్టరేట్ సముదాయం , ఖమ్మం జిల్లా కార్యాలయం నందు సమర్పించాలని కోరారు.

## గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు వెంటనే భాధ్యతలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, (సూర్య బ్యూరో):గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు వెంటనే బాధ్యతలు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ శుక్రవారం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి కొనిజర్ల మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి. వెంకటాయపాలెం, తనికెళ్ల గ్రామ. పంచాయతీల తనిఖీ చేసి, ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నది పరిశీలించారు. ప్రత్యేక అధికారులు వివిధ గ్రాంట్లకు సంబంధించి నగదు పుస్తకాలు, సాధారణ నిధులు, ఉపాధి హామీ నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే మంజూరయిన నిధులు, సమావేశాలు, గ్రామ సభల రిజిషర్లు తదితరాలన్ని పరిశీలించి తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రిజిస్టర్ల నమోదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, కొనిజర్ల ఎంపిడివో మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, మురళీకృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# శాఖలో క్రమశిక్షణ, సమయపాలన ముఖ్యం: పోలీస్ కమిషనర్









**సూర్య ప్రతినిధి ఖమ్మం**
పోలీసు శాఖలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం పోలీసు పెరేడ్ మైదానంలో సిటీ ఏఆర్ సిబ్బంది 15 రోజుల మొబలైజేషన్ ముగింపు కార్యక్రమంలో నిర్వహించిన పెరేడ్‌కు పోలీస్ కమిషనర్ హజరై పరిశీలించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు సహాయకారిగా ఉండే ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ విభాగానికి సమస్య నిలువరించే సమయస్ఫూర్తి ఉండాలన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెనువెంటనే ఆశ్రయించేది పోలీస్ శాఖనే అలాంటి పోలీస్ వ్యవస్థలో పనిచేసే సిబ్బంది మరింత ఉత్సాహంగా విధులు నిర్వర్తించాలంటే నిరంతర శిక్షణ అవసరమని అన్నారు. సిబ్బందికి శారీరక వ్యాయామం, ఆయుధాల పనితీరు, ఉపయోగాలు,



స్క్వార్డ్ డ్రిల్ మొదలైన అంశాలపై 15 రోజులుగా ఏఆర్ పెరేడ్ గ్రౌండ్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ భరితమైన విధి నిర్వహణ అలవరుచుకొని, ఆరోగ్యంగా ఉండటమే కాక, శారీరిక,మానసిక సమస్యలు కూడా దూరమవుతాయని, శారీరక సామర్థ్యం మరింత మెరుగు పడుతుందన్నారు. నిరంతర విధులతో సిబ్బంది ఒకరికొకరు దూరంగా ఉంటారు కనుక ఈ మొబలైజేషన్ డ్రిల్ వలన అందరూ ఒకచోట కలవడంతో వారి మధ్య స్నేహ సంబంధం పెరిగి, ఒకరికొకరు సమన్వయం కలిగి ఉంటారని, అధికారులతో కూడా పరస్పర సంబంధం పెరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు పోలీస్ సిబ్బందితో ముఖముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు. సీపీ కార్యాలయంలో పరిధిలో పరిష్కరించే పదోన్నతి, ఇంక్రిమెంట్స్,ఇతర సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని, ప్రభుత్వ పరంగా రావలసిన బెన్ఫిట్స్ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందికి కమిషనర్ చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ఒ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, తిరుపతి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**సూర్య ప్రతినిధి ఖమ్మం**
యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నేడు నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మెగా జాబ్ మేళా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 65 కి పైగా కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా లో భాగస్వామ్యం అవనున్నట్లు, 5 వేలకు పైగా ఉద్యోగాలకు నియామకం చేసుకోనున్నట్లు, నిరుద్యోగ యువతకు ఇది ఒక సువర్ణావకాశమని కలెక్టర్ అన్నారు. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి, 10వ తరగతి, ఇంటర్, బిఎ, బిఎస్సి, బికాం డిగ్రీ, పీజీ అన్ని విభాగాల, డిప్లొమా అన్ని విభాగాల, బీఫార్మా అన్ని విభాగాల, ఎంఫార్మా, హెూటల్ మేనేజ్మెంట్ అన్ని విభాగాల, డ్రైవర్స్, బి.ఇ., బి.టెక్., ఎం.టెక్. అన్ని విభాగాల, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్ అన్ని విభాగాల ఉత్తీర్ణత కలిగిన వారు ఈ మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని ఆయన అన్నారు. అభ్యర్థులు %https: //forms. hele/aWH 1uo5poS6RrT3D%6 వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, హెల్ప్ లైన్ నెంబర్లు 8886711991, 9642333668 సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## పిఓఎస్ మెషీన్ ద్వార మాత్రమే ఎరువులు విక్రయించాలి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండలంలోని కూసుమంచి,పాలేరు,నరసింహులగూడెం గ్రామాలలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల శుక్రవారం తనిఖీ చేశారు. వ్యవసాయ శాఖ ప్రవేశ పెట్టిన ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం అనే యాప్ ద్వారా ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల డీలర్లు అందరూ పిఓఎస్ మెషీన్ ద్వార మాత్రమే ఎరువులను విక్రయించాలని, డీలర్ల వద్దకు స్టాక్ వచ్చిన వెంటనే డి.వో నెంబర్ ఎంటర్ చేసి స్టాక్ ను వెంటనే రిసీవ్ చేసుకోవాలని, గోడౌన్లలో ఎరువుల కట్టలను లెక్కించేందుకు వీలుగా సరిగా నెట్టింగ్ వేసుకోవాలని సూచించారు. డీలర్లు ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే ఎఫ్సిఓ-1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. డీలర్లు అందరూ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఓ ఫార్మ్ ను లైసెన్సు లో పొందుపరుచుకోవాలని తెలిపారు. అదే విధంగా పెస్టిసైడ్ లైసెన్సులో పీసీలను జతపరచుకోవలని వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర,మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి,డీలర్లు పాల్గొన్నారు.

మైనర్లకు మోటర్ సైకిల్ ఇస్తే శిక్షతప్పదు

### రహదారి నియమాలను అతిక్రమించిన వారికి సీఐ కౌన్సిలింగ్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 2 )కారేపల్లి సిఐ మైనర్లకు మోటర్ సైకిలిస్తే అట్టి వారిపై కఠిన శిక్షలు తప్పవని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కారేపల్లిలో సీఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీని చేపట్టారు. నెంబర్ ప్లేట్, డ్రైవింగ్ లైసెన్స్ లేని మోటర్ సైకిళ్ళను అపి చలాన్లు విధించారు. మోటర్ సైకిల్ నడుపుతున్న మైనర్లకు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కౌన్సింగ్ నిర్వహించారు. మరోసారి పట్టుబడితే బండి ఇచ్చిన తల్లిదండ్రులపై కేసులు పెట్టి జైలుకు పంపటం జరుగుతుందని హెచ్చరించి వదిలివేశారు.

## ఎన్నో ఆటుపోటులెదురైనా వీడని పట్టు

**కారేపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 2)రాజకీయంగా ఎన్నో అటుపోటులొచ్చిన పట్టుదలతో అభివృద్ధికి పాటుపడటం అభినందనీయమని ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతిని ఎంపీడీవో చంద్రశేఖర్, సింగరేణి సీఐ తిరుపతిరెడ్డిలు సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళ అయినా ధైర్యంగా అభివృద్ధికి రాజీ లేకుండా పని చేశారని కొనియాడారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆదెర్ల స్రవంతి మాట్లాడుతూ..సింగరేణి పంచాయతీ అభివృద్ధిలో సహకరించిన గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి,కార్యదర్శి యాకలక్ష్మి,మండల కోఅప్షన్ ఎండీ.హనీఫ్,కాంగ్రెస్ జిల్లానాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, సురేందర్‌మనియార్,పోలగాని శ్రీనివాస్, వాంకుడోత్ గోపాల్,తాజుద్దీన్, తొగరు శ్రీను,సీపీఐ మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి,నాయకులు చెరుకూరి నర్సయ్య,నాగవెల్లి సుధాకర్, గ్రామస్తులు తురక రాంబాబు,ఆరెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## అందరివాడుగా అభివృద్ధికి బాటలు

**అభివృద్ధిలో బన్సీలాల్ మార్కు**
**పాలకవర్గానికి గ్రామస్తుల సన్మానం**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 2) సింగరేణి మండలంలోని అందరివాడుగా ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అబివృద్ధికి బాటలు వేశారు. సీపీఎం సర్పంచ్‌గా అదే మార్గదర్శకంలో నడిచి గ్రామస్తుల ఆదరాభిమానాలు చూరగొన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్దే ధ్యేయంగా సర్పంచ్ రెండో విడుత సైతం ద్విగ్విజయంగా పని చేసి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, ఉపసర్పంచ్ లాకావత్ చంద్రశేఖర్ లను ఎంపీటీసీ మూడు జ్యోతిమోహన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బన్సీలాల్‌తో పాటు పాలక వర్గాన్ని శాలువలతో సన్మానించారు. ఈసందర్భంగాసర్పంచ్ బానోత్ బన్సీలాల్ మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధిలో భేషాజాలు లేకుండా అందరిని కలుపుకోని ప్రయాణించినట్లు తెలిపారు. అభివృద్ధిలో సహకరించిన ఎంపీటీసీ మూడు జ్యోతిమోహన్,గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి రవి, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్, గ్రామస్తులు బోడా సెత్రాం, ఇస్లావత్ శంకర్, భూక్యా మాన్‌సింగ్, దారావత్ సక్రు, గుంపిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న బహిరంగంగా స్ర్కాప్ వేలం పాట



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలంలో పనికిరాని( స్ర్కాప్) సామాన్లు ఈ నెల 10వ తేదీన బహిరంగ వేలం పాట అమ్మకమునకు ఉంచబడిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అమ్మకమునకు ఉంచబడిన పాత సామాన్లు కంప్యూటర్ చైర్స్, ఆఫీస్ జెట్ ప్రింటర్, ప్రింటర్ కం ప్యాక్స్, ట్యూబ్ లైట్ ఫ్రేమ్స్, యుపిఎస్, మానిటర్స్, ప్లాస్టిక్ చైర్స్, ఎగ్జిక్యూటివ్ చైర్స్, ఓల్డ్ వుడెన్ బోర్డ్స్ ,బ్లూ స్టార్ వాటర్ ఫిల్టర్, కంప్యూటర్ కీబోర్డ్, క్యాటరేజెస్, కెనాన్ జిరాక్స్ మిషన్, ఆఫీస్ టేబుల్, ఎక్స్పైడ్ బ్యాటరీ, మౌస్, స్మాల్ యుపిఎస్, రౌటర్ అండ్ అడాప్టర్, ఏసీ డోర్స్, ఐరన్ చైర్స్, సిపియుఎస్( ఓన్లీ క్యాబినెట్), సిపియుఎస్( విత్ మదర్ బోర్డ్స్ ),స్కానర్స్, సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసిన వారు రూ0 10 వేల ధరావతు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ప్రాజెక్ట్ అధికారి, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం వారు పేరున తీసుకొని దరఖాస్తు ఫారం నకు జతపరిచి ఈనెల 10వ తారీకు మధ్యాహ్నం 1.00 గంట లోపల ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ, వారి కార్యాలయంలో సమర్పించాలని, వేలంపాట అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుండి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి ప్రారంభిస్తారని, దరఖాస్తు ఫారం ఒక్కంటికి రూ1 వెయ్యి చొప్పున చెల్లించి భద్రాచలం, ఐటీడీఏ కార్యాలయం నుండి పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి 5.00 గంటల లోపు ఈ నెల 03 తేదీ నుండి 09వ తేదీ వరకు పొందగలరని, సదర్ పాత సామాన్లను తనిఖీని పని దినములలో ఐటీడీఏ కార్యాలయంలో చూసుకోగలరని, పై కార్యాలయం నుండి మిగతా వివరములు మరియు నిబంధనల గురించి తెలుసుకోవాలనుకునే వారు 6302748692/9948025774 ఫోన్ నెంబర్లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

# మధ్యంతర బడ్జెట్‌లో విద్యా రంగానికి తీరనిలోటు



టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లో విద్యా రంగానికి తీరనిలోటు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు హరీష్ అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు హరీష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పూర్తిగా విద్య రంగాన్ని విస్మరించిందని విద్యారంగానికి బడ్జెట్లో పది శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.61 శాతం కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ఈ నిధులు ఏమాత్రం సరిపోవని అన్నారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణలో త్రిపుల్ ఐటీ, ఐఐటి, ఐఐఎం,లతోపాటు జిల్లాకు నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఉన్న ఈ బడ్జెట్లో ఆ ఉసే లేదని విమర్శించారు. తెలంగాణ పట్ల బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, ఒకవైపు నాణ్యమైన విద్య అందిస్తామని అబద్ధపు మాటలు చెపుతూ నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. దేశంలో విదేశీ ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసే ప్రయత్నం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నా శైలి సరైంది కాదని దేశం ధర్మం అంటూ గొప్పగా చెప్పుకునే మోడీ ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేష్, ప్రవీణ్ , సంతోష్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించాలని మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఆళ్లపల్లి మండలంలో పలు సమస్యల పరిష్కారాన్ని కోరుతూ రెవిన్యూ గృహ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కాంగ్రెస్ మండల నాయకులు శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ మేరకు మండల పరిధిలోని బీసీ వర్గాలకు చెందిన భూములకు పట్టాలు ఇప్పించాలని అలాగే పట్టాల రెన్యువల్ చేసి బ్యాంకులలో రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. జిల్లా కేంద్రం నుండి ఆళ్ల పల్లి మండలానికి డబల్ రోడ్ శాంక్షన్ చేయించాలని ,మర్కోడు నుండి రేగళ్ల వరకు 14 కిలోమీటర్ల బీటీ రోడ్డు మంజూరు చేయాలని, ఆళ్లపల్లి నుండి మామ కన్ను మధ్యలో గల కిన్నెరసాని నదిపై నిర్మిస్తున్నటువంటి వంతెన పలు కారణాల చేత నిలిచిపోయిందని వంతెన నిర్మాణం పునర్ధరించి పూర్తి చేయాలని తదితరాంశాలపై వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రేసు వెంకన్న గౌడ్ మండలూజు ముత్యమాచారి వైకుంఠం ఎం సురేంద్ర చారి, ఎస్.కె అక్బర్ , ఎస్.కె అజీస్, రేసు సురేందర్ దీకొండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాలకు శుభాకాంక్షలు తెలిపిన కేటిపిఎస్ 327 యూనియన్ నాయకులు

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) – ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కేంద్ర మార్కెటింగ్ సహకార సొసైటీ (డిసిఎంఎస్) కు నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు కు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్ టియూసి కి చెందిన పాల్వంచ కేటిపిఎస్ 327 యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో శుక్రవారం 327 యూనియన్ నాయకులు కొత్వాలను కలిసి ఆయనను బొకే, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఈఈయూ– 327 ఐఎన్ టియూసి జెన్ కో రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబ్దుల్ మజిద్, సీనియర్ నాయకులు సాదం రామకృష్ణారావు, జాలే కరుణాకర్ రెడ్డి, 7వ స్టేజి రీజియన్ అధ్యక్షులు కే బిక్షపతి, కోశాధికారి సత్తెయ్య, జి ఇంద్రసేన, బి లెనిన్, శ్రావణ్, భాస్కర్, జామ్లా నాయక్, పోతురాజు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## స్పెషల్ ఆఫీసర్ గా తాసిల్దార్ కోట రవికుమార్ ఎంపిక.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – జనవరి 31వ తేదీ న సర్పంచుల పదవీకాలం ముగిసిపోయినందున రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీల కు గెజిటెడ్ అధికారులను మొదటి ప్రాధాన్యతగా స్పెషల్ అధికారులుగా నియమించింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఇల్లందు మండలం లోని బాలాజీ నగర్, తిలక్ నగర్ గ్రామపంచాయతీలకు ఇల్లందు తహసీల్దారుగా పనిచేస్తున్న కోటా రవికుమార్ ను స్పెషల్ ఆఫీసర్గా ఎంపిక చేసారు. ఈ మేరకు కోటా రవికుమార్ స్పెషల్ ఆఫీసర్ గా శుక్రవారం భాద్యతలు చేపట్టారు. అనంతరం తిలక్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామపంచాయతీ ఆవరణలో పూల మొక్కలు నాటి పంచాయతీ బాధ్యతను స్వీకరించారు.

## కో-ఆపరేటివ్ చైర్మన్ గా ఎల్లిన రాఘవరావు ఏకగ్రీవ ఎన్నిక....

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – దమ్మపేట కో–ఆపరేటివ్ చైర్మన్ గా నాచారం గ్రామానికి చెందిన ఎల్లిన రాఘవరావును శుక్రవారం సొసైటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కో–ఆపరేటివ్ సొసైటీ సిబ్బంది , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కోపరేటివ్ డైరెక్టర్లు నూతనంగా ఎన్నికైన వెల్శిన రాఘవరావుకు శుభాకాంక్షలు తెలిపారు.



## స్పెషల్ ఆఫీసర్ గా భాద్యతలు చేపట్టిన . గుంటి సత్యనారాయణ



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం చుంచుపల్లి మండలం ఉన్న రుద్రంపూర్, గౌతంపూర్, 3–ఇంక్లైన్ గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్గా చుంచుపల్లి మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగియడంతో పంచాయతీ ఎలక్షన్లు ముగిసి సర్పంచులు ఎన్నికయ్యావరకూ స్పెషల్ ఆఫీసర్లే పంచాయతీ పరిపాలన వ్యవహారాలు చూసుకుంటారని తెలిపారు.

# ఆన్లైన్ మోసాల పై అవగాహన కలిగి ఉండాలి- సైబర్ క్రైమ్ డిఎస్పి కృష్ణయ్య





సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) – ఆన్లైన్ లో జరుగుతున్న మోసాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, మోసపూరితమైన ఫోన్ కాల్స్ ని నమ్మవద్దని సైబర్ క్రైమ్ డి.ఎస్.పి ఏ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థిని విద్యార్థులతో వారు మాట్లాడుతూ మనం వాడే మొబైల్స్ లో ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ ఓఎల్ఎక్స్ అమెజాన్ ఫ్లిప్కార్ట్ స్నాప్ డీల్ లోన్ యాప్స్ వల్ల సైబర్ నేరస్తులు మెసేజ్లు ఫోన్లు ఫోటోలను మార్చుతూ తప్పుడు అడ్రస్సులతో మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆధార్ కార్డు అప్డేట్ చేయాలని లాటరీ వచ్చిందని ఏటీఎం కార్డ్ నెంబర్ చెప్పాలని బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామంటూ మీ ఓటీపీని అడుగుతారని అలాంటి ఫోన్ కాల్స్ ను నమ్మవద్దని సూచించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల సైబర్ క్రైమ్ నేరస్తుల సంఖ్య పెరుగుతుందని వారు చూపించే ఆఫర్ల పట్ల ప్రజలు ఆకర్షితులై మోసపోవద్దని తెలిపారు. ఎవరైనా ఆన్లైన్ ద్వారా మోసపోయినట్లు తెలుసుకున్నట్లయితే వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. నేటి యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా టెక్నాలజీ సరైన మార్గంలో ఉపయోగించుకొని బాగా చదువు కొని ఉన్నత శిఖరాలలోను అధిరోహించుకోవాలని తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా ఆన్లైన్లో జరుగుతున్న మోసాలను వివరించారుఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సీఐ జితేందర్, సుజాతనగర్ ఎస్ఐ ముత్తినేని సోమేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ వి.సీతారామ్ ప్రసాద్, శ్రీకాంత్, సైదయ్య, బాబురావు, లకపతి, ఏఎస్ఐ రామకృష్ణ, హెచ్ వోడి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# 60 రోజులు... 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యం

**-రోజుకు 2.3 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి**

**-దేశ ఇంధన అవసరాల కోసం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి**

**-ఏరియా జీఎంలకు సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ దిశా నిర్దేశం**





కొత్తగూడెంసింగరేణి, సూర్య (మేజర్ న్యూస్ )– దేశ, రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు వీలుగా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ సాధించాల్సిందేనని.. దీని కోసం అందరూ సమష్టిగా, ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగాలని సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి పురోగతి, నూతన ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్ గరిష్ఠంగా ఉంటుందని ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిరాటంకంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వీలుగా సింగరేణితో ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ కేంద్రాలకు తగినంతగా బొగ్గు రవాణా చేయాలని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి మిగిలిన రెండు నెలల కాలంలో ఇంకా 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకు కనీసం 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా ఆశాజనంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 10 నెలల కాలంలో 56.7 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకోగా 56.3 మిలియన్ టన్నులను సాధించగలిగామని.. గత ఏడాది ఇదే సమయానికి సాధించిన ఉత్పత్తి లక్ష్యంపై 4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా భూపాలపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల్లో ఉత్పత్తి పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా ఏరియాల జీఎంలను ఆదేశించారు. ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టర్లు నిర్దేశిత సంఖ్యలో యంత్రాలను అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. వారి పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు(ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీం(సీపీపీ) జక్కం రమేశ్, జీఎం(మార్కెటింగ్) జి.దేవేందర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా గాయకుడు గద్దర్ పుట్టినరోజు వేడుకలు

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – విప్లవకవి, ప్రజా గాయకుడు నంది అవార్డు గ్రహీత గద్దర్ జన్మదిన వేడుకలను కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాకాలపాటి కృష్ణయ్య కళాభవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల సంఘ గౌరవ అధ్యక్షులు పాకాలపాటి రోశయ్యచౌదరి గద్దర్ ఫోటోకు పూలమాలవేసి నివాళు లర్పించారు. అలుపెరుగని పోరాట యోధుడని, తన విప్లవ సాహిత్యంతో నిరంతరం ప్రజా సమస్యలపై పోరు సల్పిన ప్రజాగాయకుడని కొనియాడారు. వారి అడుగుజాడల్లో నడుస్తామని గద్దర్ పాలు పాడి ప్రజలను చైతన్య వంతులను చేయడంతో తమ వంతు పాత్ర నిర్వహించడంలో వెనుకడుగువేయమని నినదించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు ఎస్కె.భాషా, ఎస్కె.ఖాసీం, ఎల్లయ్య,, సిహెచ్.గోవర్ధన్, ఎస్.మీరాలు పాల్గొని నివాళులర్పించారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలో నేడు ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 02:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రామవరం,చిట్టి రామవరం,గరిమెళ్లపాడు, 2 ఇంక్లైన్ , ఎస్ సి బి నగర్ ప్రాంతాలలో విద్యుత్ లైన్లు మరమ్మత్తుల కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేడబడునని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# అల్పాహారం ఏర్పాటుకు పదివేలు వితరణ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–టేకులపల్లిమండలంలోని ముత్యాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గర్లో ఉండడంతో పాఠశాలలో అదనపుగా స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. సాయంత్రం సమయంలో ఎక్కువ సమయం పాఠశాలలో ఉన్న పిల్లలకి అల్పాహారం ఏర్పాటుకు శుక్రవారం లక్కినేని శ్యామ్ తన సొంతగా 10000 రూపాయలు ప్రధానోపాధ్యాయులు రామచందర్ సింగ్ కు అందజేసినట్లుతెలిపారు. ఈకార్యక్రమంలోమాజీసర్పంచ్ రమాదేవి , గ్రామ పెద్దలు లక్కినేని మురళి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపును తొలగించాలి.. పంచాయతీ అధికారి నోటీసులు..




దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– మండల కేంద్రంలోని అప్పారావుపేట రోడ్ లో నివాసాల మధ్యలో ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు ఈ క్రమంలోనే మద్యం షాపును తొలగించాలని పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కు స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు నోటీసులు జారీ చేశామని ఆయన తెలిపారు ఈ దిశలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వెనక భాగంలో ఉన్న మద్యం షాపు భక్తులకు పలు ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన తెలిపారు

# ఐఎన్‌టియుసిని గెలిపించిన కార్మికులలో గందరగోళం

- కొందరు ముడుపులు చెల్లించి పదవులు తెచ్చుకోవడం హాస్యస్పదం
- సింగరేణిలో ఐఎన్‌టియుసిని చక్కదిద్దేది మంత్రి పొంగులేటి మాత్రమే
- విలేకరుల సమావేశంలో ప్రభాకర్‌రావు, సోమిరెడ్డి, ఆంతోటి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతున్న క్రమంలో పన్నెండేళ్ళ అనంతరం 7వ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని గెలిపించిన కార్మికవర్గం గందరగోళానికి గురవుతున్నారని ఆ యూనియన్ నాయకులు ఎం.ప్రభాకర్‌రావు, ఎం.సోమిరెడ్డి, ఆంతోటి నాగేశ్వరరావులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎస్సి, ఎస్టి సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో ఇటీవల జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) సింగరేణి వ్యాప్తంగా 6 ఏరియాల్లో విజయం సాధించిందని ఈ క్రమంలో కొత్తగూడెం రీజియన్‌లోని 4 ఏరియాలను కైవసం చేసుకోవడం హర్షణీయమన్నారు. సదరు ఎన్నికల్లో ఐఎన్‌టియుసి విజయం సాధించడంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో కృషి చేసి గెలిపించుకోవడం జరిగిందని కార్మికులు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన సింగరేణిలో కూడా గెలుపు సాధ్యపడిందన్నారు. సింగరేణిలోని ఐఎన్‌టియుసిలో నెలకొన్న అంతర్గత విభేదాలు, ముఠా కుమ్ములాటలు, ముడుపులిచ్చి పదవులు కొనుగోలు చేసుకోవడం వంటి వాటిని రాష్ట్ర మంత్రి పొంగులేటి జోక్యం చేసుకొని సద్ది చెప్పడంతో పాటు ఏకతాటి నడిపించాలని కోరారు. ఐఎన్‌టియుసిని గెలిపించిన కార్మికులు గంధరగోళానికి లోనవుతున్నారని కార్మికుల హక్కుల సాధన కోసం పాటుపడాలని యూనియన్‌ను గెలిపించుకుంటే నాయకులు కార్యకర్తల మధ్య అంతర్గత విభేదాలు నెలకొనడం విచారకరమన్నారు. సింగరేణి కార్మికులకు సేవ చేసే అవకాశం పన్నెండు సంవత్సరాల అనంతరం రావడం జరిగిందని దాన్ని కూడా మట్టిపాలు చేసేలా కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. అలాగే యూనియన్ అదినాయకత్వానికి ముడుపులు ఆశ చూపి పదవులు కొనేందుకు సిద్ధమయ్యారని ఇది హేయమైన చర్యగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో బొగ్గు సెక్టార్‌లో గల ఐఎన్‌టియుసి పరిస్థితి చూస్తే 10వ జెబిసిసిఐ వేజ్‌బోర్డులో ఐఎన్‌టియుసి పాల్గొనలేదని అలాగే 11వ వేజ్‌బోర్డులో పాల్గొనేందుకు కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకున్న చివరి 2 సమావేశాల్లో మాత్రమే పాల్గొనడం జరిగిందన్నారు. కేంద్రంలో బొగ్గు గనులకు సంబంధించిన కార్మికులకు ప్రాతినిధ్యం వహించే సేఫ్టి కమిటీ స్టాండైజేషన్, సిఎంపిఎఫ్ ట్రస్ట్‌బోర్డు, సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ, తదితర కమిటీలు ఐఎన్‌టియుసికి పాత్రినిధ్యం లేకుండా పోయిందన్నారు. యూనియన్‌లో ఐక్యత లేకపోవడంతో పాటు ఒకరిపై ఒకరు న్యాయస్తానాల్లో కేసులు వేసుకొని యూనియన్‌ను అప్రతిష్టపాలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ద్వారా సింగరేణియులకు సేవ చేసుకునే అవకాశంతో పాటు 6 గ్యారెంటీల అమలు కోసం కృషి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. యూనియన్‌లో పైరవీకారులకు డబ్బులతో ప్రలోభ పరచి పదవులను కొనుక్కోవాలని చూసిన వారికి స్తానం లేకుండా గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ బద్ధమైన పద్ధతిలో అన్ని ఏరియాల్లో కమిటీల ఎన్నిక ఓటింగ్ ద్వారా జరగాలని కోరారు. అలాగే రానున్న కార్మిక సంఘం ఎన్నికల్లో యూనియన్ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసి 11 ఏరియాల్లో విజయం సాధించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటిలకు బహుమతిగా అందించాలని కోరారు. ఈ సమావేశంలో బందెల విజయేందర్, నిమ్మల రాజేశ్వరరావు, మహిళ కార్మికులు, కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ ఏరియాల కార్మికులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు మెరిటీ కమ్ సీనియారిటి కల్పించాలి



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - విద్యుత్ ఉద్యోగులకు మెరిట్ కమ్ సీనియారిఇ కల్పించాలని టిఎస్ జెంకో ప్రెసిడెంట్ కొమరవెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కెటిపిఎస్ బిసి అసోసియేషన్ హాల్‌లో జరిగిన జనరల్ బాడి సమావేశంలో రవీందర్ మాట్లడుతూ బిసి ఉద్యోగులు విద్యుత్ సంస్థల్లో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వీరికి ప్రనమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎక్కుమంది బిసిలకు ప్రమోషన్లు రాక తమ కంటే జూనియర్స్ ప్రమోషన్లు వచ్చి బాదపడుచున్నారని, విద్యుత్ సంస్త టిఎస్ జెంకోలో పెన్షన్ ఉన్న ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడంలేదని ఆరోపించారు. దీని వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, జీఓ నెం.6 అని కొత్త జీవో తెచ్చి పెన్షన్ లేని ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబానికి ఒకసారి మాత్రమే ఉద్యోగం ఇస్తున్నారని 2వ సారి డిపెండెంట్ ఉద్యోగం ఇవ్వడం లేదని, జీవో నెం-6 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో పెన్షన్ సౌకర్యం 2004 వరకు ఇస్తే విద్యుత్ సంస్తలో మాత్రమే 1999 వరకు మాత్రమే ఇస్తున్నారని టిఎస్ జెంకోలో కూడా 2004 వరకు ఇపిఎఫ్ నుండి జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో కెటిపిఎస్-5, 6 దశల బ్రాంచ్‌కు నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## పంచాయతీ మాజీ పాలకవర్గానికి సన్మానం



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీకాలం గురువారంతో ముగిసింది. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల కమిటీ అన్నపురెడ్డిపల్లి పంచాయతీ మాజీ పాలకవర్గానికి సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్, బోడ పద్మ, ఉప సర్పంచ్ పర్సా వెంకటేశ్వరావు, వార్డు మెంబర్లు మల్లెల కృష్ణకుమారి, బాణావత్ దీప, చల్ల శ్రీను, ధారావతు రాజేష్, పోతురాజు ఆదినారాయణ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదేళ్లు పదవీకాలంలో ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సేవ చేశారని, పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు, పివిఆర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్

**- 21 మంది బాలకార్మికులకు విముక్తి :ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )-బాల కార్మిక వ్యవస్థని నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ లో భాగంగా జనవరి ఒకటవ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు,వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.జిల్లా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ దాడులలో భాగంగా మొత్తం 21 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు.ఇందులో 07 గురు బాలికలు ఉండగా 14 మంది బాలురు ఉన్నారు.ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు బాలురు , నలుగురు బాలికలను గుర్తించినట్లు తెలిపారు.బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు.జిల్లాలో మొత్తం 15 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని తెలియజేసారు.అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కి కానీ 1098కి కానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి .ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాల కార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన ఆరెఎస్సై రమాదేవి,ఎస్సై శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, పీసీలు మల్లికాంబ,శిరీష,రాంబాబు లను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# పోస్టుమెట్రిక్ ఉపకార వేతనములకు గడువు పెంపు

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- 2023-24 విద్యాసంవత్సరమునకు పోస్టుమెట్రిక్ ఉపకార వేతనములకు సంబంధించి జిల్లాలోని యస్.సి. యస్టి, బి.సి, ఇబిసి, మైనారిటీ , దివ్యాంగుల విద్యార్థులు మీ అర్హతలను బట్టి పోస్టుమెట్రిక్ కోర్సులు చదువుతున్న ఫ్రెష్ రెన్యువల్ అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తమ వివరములు ఈ-పాస్ వెబ్ సైట్ నందు ఉపకార వేతనములు మంజూరి నిమిత్తం నమోదు చేసుకొనుటకు మార్చి 31 వ తేదీ వరకు పొడగించటం జరిగింది .ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిని డి.అనసూర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యం వారికి తెలియజేయునది ఏమనగా, మీరు మీ విద్యా సంస్థలలో చదువుతున్న అర్హత కలిగిన ఫ్రెష్ ,రెన్యువల్ విద్యార్థిని, విద్యార్థుల వివరములు ఈ పాస్ వెబ్ సైట్ నందు సత్వరమే నమోదు చేయించాలని పేర్కొన్నారు . అర్హత కలిగిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ఈ పాస్ వెబ్ సైట్ నందు నమోదు చేయించే పూర్తి బాధ్యత సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యందే.కావున అర్హత కల్గిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కొరకు ఈ-పాస్ వెబ్ సైట్ %ట్ట్రజూం:కీ/వశ్రీఖఅస్త్రుఖుఖవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% నందు నమోదు చేసుకోగలరు.2023-24 సంవత్సరమునకు నమోదు చేసిన అర్హత కలిగిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు అన్ని పత్రాలు జతపరిచి హార్డ్ కాపీలు స్పైరల్ బైండింగ్ రూపంలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యం వెంటనే జిల్లా యస్.సి. అభివృద్ధి అధికారి కార్యాలయం, రూమ్ నెం.27, సెకండ్ ఫ్లోర్, కలెక్టరేట్ సముదాయం (ఐడీవోసి ), పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం నందు ఉపకార వేతనము మంజూరు కోసం అందచేయాలన్నారు.

## బడ్జెట్ లో తెలంగాణ కు మొండి చెయ్ - నయీామ్ ఖురేషి



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన 47.65 లక్షల కోట్ల ఓటు ఆన్ అకౌంట్ బడ్జెట్ లో తెలంగాణ కు మొండి చెయ్ చూపించిదని రాష్ట్రా మైనారిటీ నాయకులు నయీామ్ ఖురేషి అన్నారు. వ్యక్తిగత ఆదాయపు స్లాబ్ లో అంతంతా మాత్రం ఉన్నదని అదే విధముగా 80%జ, 80ఞ% లో ఇటువంటి పార్పు సామాన్యుడుకి దక్కాలేదన్నారు కార్పొరేట్ కంపెనీలకు 30 శాంతం నుంచి 22 శతని తాగించ్చారని పేర్కొన్నారు. తెలంగాణ విభజన సందర్బంగా పొందుపార్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఉసెలేదన్నారు. కాళేశ్వరాణి జాతీయ హెూదా ప్రకటించలేదని నయీామ్ ఖురేషి పేర్కొన్నారు.

# బడ్జెట్లో పేదల సంక్షేమం పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

- కార్పొరేట్ విదానాలతో దేశానికి ప్రమాదకరం.
- రేపాకుల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి.
- ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వ కుట్ర
- అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం సామాన్య, పేద ప్రజల సంక్షేమం పట్టించుకోకపోవడం దుర్మార్గమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ లు విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలందరిని లక్షాధికారుల్ని చేస్తానని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిందన్నారు. కానీ పేద ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ప్రమాదకరమైన విదానాలు అవలంభిస్తోందని విమర్శించారు. పేదలకు ప్రజాపంపిణీ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం నిధులు 31 కోట్లు తగ్గించడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఆహార భద్రత చట్టం చేయాలని, ఆహార ధాన్యాలు సన్నబియ్యం, పప్పు ధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువులు కేరళ ప్రభుత్వం వలె పేదలకు అందించి ఆకలి చావులు నివారించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి బిజెపి ప్రభుత్వ కుట్ర 2లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలి. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచకుండా గతేడాది సవరించిన బడ్జెట్ కంటే తక్కువ కేటాయింపులు చేశారని విమర్శించారు,2023-24 సంవత్సరం కేటాయించిన బడ్జెట్లో 87వేల కోట్లతో పాటు మరో 15వేల కోట్ల రూపాయల మేర చేసిన పనికి బకాయిలు ఉన్నాయని తెలిపారు, అంటే మొత్తం లక్ష కోట్ల రూపాయలు కేటాయించి, ఈ సంవత్సరం 86వేల కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదని విమర్శించారు,దీని వల్ల వలసలు నివారించడానికి, గ్రామీణ పేదల ఆర్థిక తోడ్పాటు కోసం తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం నిరుపయోగంగా మారుతుందన్నారు, ప్రతి సంవత్సరం 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, ప్రతి కుటుంబానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు, ఉపాధి హామీ పనులు లేక పేదలు పనికి దూరమవుతున్నారని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు, పేదలకు ఇంటి నిర్మాణం, ఉద్యోగాలు వంటి హామీలు నెరవేర్చడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు, కార్పోరేట్లకి ఊడిగం చేస్తూ దేశం సంపద దోచి పెడుతూ, దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులు, రైతులు సామాన్య పేదలను అభివృద్ధికి దూరం చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, జిల్లా నాయకులు సిద్దెల రాములు, కోట బాలక్రిష్ణ, సోల్తి రఘు, రాంబాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం



- ప్రారంభించిన కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) - పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి ప్రారంభించారు. శుక్రవారం 35 వార్డ్లోని ప్రభుత్వ కూలిలైన్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులకు పరీక్షలు సందర్భంగా పులిపాటి ప్రసాద్ అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండారి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వ సహకారలతోపాటు స్వచ్ఛంద సేవ సంస్థలు వారు అందిస్తున్న పులిపాట వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కొద్దిరోజులలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు ప్రతిభను చాటుకొని ప్రభుత్వ కూలి లైన్ హై స్కూల్ని రాష్ట్రస్థాయిలో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెచ్ఎం కళ్యాణ్ శర్మ, ఉపాధ్యాయులు రామారావు సత్యవేణి, ఊహ, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## జాతర అభివృద్ధికి సహకరించండి



గుండాల, సూర్య (మేజర్న్యూస్) - మార్చి 6, 7, 8 తేదీలలో గుండాల మండలంలోని యాపలగడ్డ గ్రామంలో జరుగు శ్రీ పగిడిద్దరాజు జాతర వసతుల కల్పనకు, అభివృద్ధికి సహకరించాలని పినపాక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు ను శుక్రవారం జాతర నిర్వాహకులు మణుగూరు ప్రజాభవన్లో కలిసి వినతి పత్రం సమర్పించారు. మేడారం జాతర అనంతరం తిరుగు వారంలో జరుగు శ్రీ పగిడిద్దరాజు జాతరను మండలంలో అరెం వంశీయులు ప్రతిఏటా ఘనంగా జరుపుతారు. ఈ జాతరకు రాష్ట్రంలోని నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. కావున గద్దెల వద్ద భక్తులకు అసౌకర్యం కలగకుండా వసతుల ఏర్పాటుకు ఆలయ అభివృద్ధికి ఆర్థికంగా సహకరించాలని కోరారు. దీనికి గాను శాసనసభ్యులు సానుకూలంగా స్పందించినట్లుగా అరెం వంశీయులు, కమిటీ సభ్యులు తలపతులు తెలిపారు తెలిపారు.

## ఘనంగా శ్రీ బాలాజీ సత్సంగ వార్షికోత్సవం..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) - మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ సత్సంగ మందిరంలో శుక్రవారం శ్రీ బాలాజీ సత్సంగ 22వ వార్షికోత్సవ వేడుకలు సత్సంగపరివేక్షకులు పామర్తి నరసింహారావు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. మందిరంలో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సత్సంగ సభ్యులు ప్రత్యేక పూజలు, భజనలు, చేశారు. ఈ సందర్భంగా సత్సంగ పర్యవేక్షకులు మాట్లాడుతూ శ్రీ ప్రభానంద డాక్టర్ గాజర్ల వీరభద్రం గురువుగారిచే 2 ఫిబ్రవరి 2002 నా శ్రీ బాలాజీ సత్సంగం ఏర్పాటు చేశారని, అప్పటినుండి ఇప్పటివరకు అంచలంచలుగా ఎదుగుతూ పలు గ్రామాల్లో సత్సంగాలు ఏర్పాటు చేసి భక్తితో పాటు క్రమశిక్షణ, నడవడిక, భగవద్గీత ప్రవచనాలు బోధిస్తూ ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక గొప్పదనాన్ని వివరిస్తున్నారని తెలిపారు. గురువుగారి ఆదేశానుసారం సత్సంగ మందిరంలో ప్రతి శనివారం భజనలు, ప్రవచనాలు నిర్వహిస్తున్నామన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా సత్సంగ మార్గంలో నడవాలని, సత్సంగంలో ఉండటం వలన భక్తి భావన, క్రమశిక్షణ, వినయ విధేయతలతో పాటు ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో సద్గురు ఫౌండేషన్ సెంట్రల్ కమిటీ సభ్యులు కొత్తగుండ్ల సీతారాములు (సీతయ్య), దారా శ్రీనివాసరావు, బాలాజీ సత్సంగ మేనేజర్ పూదూరి సైదులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) - నివసించే పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుకోకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గుంపెన ఎస్సీ కాలనీ గ్రామశివారులోని మైగ్రేషన్ వద్ద ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు ప్రియాంక పలువురు మహిళలను పరీక్షించి రుగ్మతలతో బాధపడుతున్న వారికి చికిత్స అందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ఔషధాలను పంపిణీ చేశారు. పలువురిని పరీక్షించి సీజనల్ వ్యాధులు, స్వల్ప వ్యాధులకు ఔషధాలు అందజేశారు. అనంతరం కుష్టి వ్యాధి వల్ల వచ్చే పరిణామాలు, వ్యాధి లక్షణాల గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. శరీరంలో స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణయ్య, ప్రేమలత, ఆశాలు పద్మ, తిరుపతమ్మ, వెంకమ్మ, తదితరులున్నారు.



## కో-ఆపరేటివ్ చైర్మన్గా ఎల్లిన రాఘవరావు

- ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు..

దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) - కో-ఆపరేటివ్ చైర్మన్గా శుక్రవారం నూతనంగా ఎన్నికైన ఎల్లిన రాఘవరావును నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు కట్రం స్వామిదొర, మండల అధ్యక్షులు ఎండి.వలీపాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మానం అనంతరం టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, సొసైటీ డైరెక్టర్లు కట్ట ఎర్రప్ప, నందమూరి నాగు, టిడిపి మండల నాయకులు పల్లేల గాంధీ, నార్లపాటి శ్రీనివాసరావు, రాయల పుల్లారావు, రాయల సూరిబాబు, చందా సుబ్బారావు, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

